prajamantalau daily pages (15-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/15/2023 6:53 AM Page 2



# తెలంగాణలో బతుకమ్మ సందడి

## శుభాకాంలు తెలిపిన కవిత, ఎర్రబెల్లి



హైదరాబాద్,అక్టోబర్14 : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఘనంగా జరుపుకొనే పండుగ సందర్భంగా తెలంగాణలో పండగ వాతావరణం నెలకొంది. ఊరూవాడ బతుకమ్మ పాటలతో సందడి నెలకొంది. ఆడబిడ్డలం దరికీ ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. మన ఆడబిడ్డల ఆత్మీయ సంగమం, తెలంగాణ ఆత్మగౌరవ సంబరం బతుకమ్మ అన్నారు. ఈ నేపథ్యంలో భారత జాగృతి రూపొందించిన బతుకమ్మ పాటల ఆల్బమ్‌ను కవిత విడుదల చేశారు. మొత్తం 10 పాటలున్న ఈ ఆల్బన్ యూట్యూబ్‌లో అందుబాటులో ఉంచారు. ఇందులో ఒక పాటకు ఎమ్మెల్సీ కవిత కోరస్ ఇవ్వడం విశేషం. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రకృతి ఒడిలో పూచే పువ్వుల పండుగ ని, పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని చెప్పారు. ప్రభుత్వమే ప్రజల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని సీఎం కేసీఆర్ ప్రారంభించి కొనసాగిస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమైన పండుగలకు ప్రజలకు కానుకలు ఇచ్చి పండుగలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో ఎన్ని పదవులు పొందారు

## బిఆర్ఎస్‌లోకే ఎలా వెళతారు

### మాజీమంత్రి పొన్నాల తీరుపై మండిపడ్డ మల్లురవి

### మంత్రి కెటిఆర్ తీరుపైనా విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్14 : మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్యకి రాజకీయ జీవితం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి వ్యాఖ్యానించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. పొన్నాల ఎన్ని ఉన్నత పదవులు అనుభవించారో మరచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..'పొన్నాల మొన్నటి దాకా బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. మొన్నటి దాకా తిట్టిన బీఆర్ఎస్ పార్టీలోకి పొన్నాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని ప్రశ్నించారు. ఆయన బిఆర్ఎస్‌లోకి వెళ్లడాన్ని ఆయన అభిమానులు కూడా జీర్ణించుకోలేరన్నారు. సోషల్ మీడియాలో చూస్తే బీఆర్ఎస్ పార్టీపై పొన్నాల ఏం మాట్లాడారో తెలుస్తుంది. పొన్నాల కాంగ్రెస్ వైపే ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. తాత్కాలికంగా నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. ఎన్నో ఉన్నత పదవులు అనుభవించిన పొన్నాల అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి పార్టీకి పనిచేసివుంటే భవిష్యత్ ఉండేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక ఇంటికి వెళ్లి ఓదార్చే సమయం మంత్రి కేటీఆర్‌కి లేదు కానీ.. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య ఇంటికి వెళ్లడానికి మాత్రం కేటీఆర్‌కి టైం ఉంటుందని ఎద్దేవా చేశారు. బీసీలపై కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు. బీసీ ఈటలపై కుట్ర చేసి, హింస పెట్టి పార్టీ నుంచి బయటకి పంపారు. టికెట్ విషయం ఇంకా ఫైనలైజ్ కాకముందే టికెట్ ఇవ్వలేదని పొన్నాల ఎలా అంటారు. విజయశాంతి బీసీ నేతనే కదా. ఆమెని ఎందుకు బయటకి పంపారు. ఆలే నరేంద్ర బీసీనే... ఆయన్ని ఎలా బయటకి పంపారు. డి.శ్రీనివాస్ మాపార్టీ నేత...ఆయన్ని కేసీఆర్ పిలిచి చివరికి ఎంత అవమాన పరిచారు. కాంగ్రెస్‌నలుగురు ముఖ్యమంత్రుల్లో ముగ్గురు బీసీలే. బీసీల గురించి మాట్లాడే అర్హత కేసీఆర్, కేటీఆర్‌లకు లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని మల్లు రవి పేర్కొన్నారు. రాజకీయ లబ్దికోసం డ్రామాలు ఆడడం బిఆర్ఎస్‌కు అలవాటేనని అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ

## బతుకమ్మ వేడుకలపై మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట,అక్టోబర్14 : ఆడపిల్లలను 'బతుకు అమ్మా'అని మనసారా ఆశీర్వదించే పండుగ బతుకమ్మ పండుగ అని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట విద్యానగర్‌లో మంత్రి జగదీశ్ రెడ్డి నివాసంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆడపడుచులతో కలిసి బతుకమ్మను పేర్చి ఆశ్చర్యపరిచారు. తీరొక్క పూలతో ఆడపడుచులు బతుకమ్మను పేర్చారు. ఈ వేడుకల్లో మంత్రి సతీమణి సునీత, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు. సునీత జగదీష్ రెడ్డి బతుకమ్మ పాటలు పాడుతూ అందరిని ఉత్తేజపరిచారు. బతుకమ్మ పాటలతో మంత్రి నివాసం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయా లకు బతుకమ్మ పండుగ ప్రతిబింబం అన్నారు. మహిళలకు ప్రతిబింభం అయిన పూలను ఆరాధించమంటే వారిని గౌరవించడమే అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా, ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ జాతి అన్నారు. ప్రకృతిని ఆరాధించే ఈ బతుకమ్మ పండుగ సంస్కృతి తెలంగాణ పేరును విశ్వవ్యాప్తం చేసింది అన్నారు. మధ్యలో కొంత నిరాదారణకు గురైన బతుకమ్మ పండుగను ఇంటికి ఇంటికి చేర్చిన ఘనత తెలంగాణ ఉద్యమానిదే అన్నారు. రాష్ట్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో బతుకమ్మ పండుగ ప్రముఖ పాత్ర వహించింది అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకలు సూర్యాపేటలో కూడా అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. రాష్ట్రంలో వైభవంగా జరిగే బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో సూర్యాపేట కూడా ఉంటుందన్నారు. సద్దుల చెరువు ట్యాంకుబండ వద్ద నిర్వహించే వేడుకల్లో వేలాది మంది ఆడపడుచులు పాల్గొంటారని తెలిపారు. ఆడపడుచులు అంతా ఒకచోట చేరి సాంప్రదాయం ఉట్టిపడేలా, ఊరంతా ఒకటై తమలో బీదా గొప్పా వర్ణం, వర్గం అంతా ఒకటే అంటూ జరుపుకునే సాంస్కృతిక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారని అన్నారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. అందుకే బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ, బతుకమ్మ అంటే పూల పండుగ, బతుకమ్మ అంటే మనిషి ప్రకృతితో మమేకం అయ్యే అత్యంత అరుదైన అద్భుతమైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులు అందరికీ మంత్రి జగదీష్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పసికందు మృతి

మెట్‌పల్లి అక్టోబర్ 14 (ప్రజా మంటలు)

నిజామాబాద్ జిల్లాఎర్గట్ల మండలం దోమ చందా గ్రామానికి చెందిన హార్ది (వయసు) 23కు డెలివరీ నొప్పులతో శనివారం ప్రభుత్వ హాస్పిటల్ లో అడ్మిట్ అయింది. ఉదయం నుంచి విపరీతంగా నొప్పులు వస్తున్నాయని చెప్పిన డాక్టర్లు పట్టించుకోవడంలేదంటూ నార్మల్ డెలివరీ అవుతుందంటూ నిర్లక్ష్యం చేసి సాయంత్రం వరకు డెలివరీ నొప్పులతో అవస్థలు పడుతున్న డాక్టర్లు పట్టించుకోవడం లేదు, అని బంధువులు తెలిపారు. సాయంత్రం ఆకస్మాత్తుగా నొప్పులు తక్కువవడంతో డాక్టర్లను అడగగా బాతురాలికి ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీయడం జరిగిందని మందులు తెలిపారు. శిశువు బాగా లేడని ఇక్కడ సరైన సదుపాయాలు లేవని కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో తీసుకువెళ్లగా డాక్టర్లు శిశువును చూసి చనిపోయి చాలా సేపు అవుతుందని చెప్పడం జరిగింది. డాక్టర్ల నిర్లక్ష్యం వలన ఓ పసికందు బలవడం జరిగిందని న్యాయం కావాలని ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. ఎస్ఐ చిరంజీవి బంధువులతో మాట్లాడి న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని బంధువులు తెలిపారు.

# ప్రవళిక మృతిపై సర్వత్రా విమర్శలు

## ప్రభుత్వ తీరుకు విపక్షాల ఆందోళన

## నివేదిక ఇవ్వాలని గవర్నర్ ఆదేశాలు



హైదరాబాద్,అక్టోబర్14 : హైదరాబాద్‌లో గ్రూప్ 2 కోసం ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య రాజకీయ మలుపు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల వేళ యువతి మరణంపై రాజకీయ పార్టీలు ఘాటుగా స్పందిస్తున్నాయి. అటు నిరుద్యోగుల్లోనూ ఆగ్రహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రవళిక ఆత్మహత్యపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ తమిళసై ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఓ ప్రైవేటు హస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రవళిక శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. ప్రవళికది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి. డిగ్రీ పూర్తి చేసిన ప్రవళిక రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని ఉంటూ కోచింగ్ తీసుకుంటోంది. గ్రూప్2 పరీక్షలు వాయిదా పడడంతో మనస్తాపానికి గురైన ప్రవళిక హాస్టల్ రూంలో సూసైడ్ చేసుకున్నట్టు స్నేహితులు, బంధువులు చెబుతున్నారు. ఆమె పేరు మీద సూసైడ్ నోట్ కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రాత్రి హైడ్రామా మధ్య ప్రవళిక మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాత్రికి రాత్రే పోస్టుమార్టం పూర్తి చేశారు. వెంటనే స్వగ్రామానికి ప్రవళిక డెడ్‌బాడీని తీసుకొచ్చారు. పోలీస్ బందోబస్తు మధ్య స్వగ్రామం బిక్కాజిపల్లికి మృతదేహం చేరుకుంది. ప్రవళిక మృతదేహం గ్రామానికి చేరుకోవడంతో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇది ప్రభుత్వ హత్యగా విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రవళిక ఆత్మహత్య విషయం తెలుసుకున్న బీజేపీ, కాంగ్రెస్ లీడర్లు రాత్రి అశోక్‌నగర్ చేరుకున్నారు. బీజేపీ సీనియర్ నేత లక్ష్మణ్‌సహా ఇతరులు ధర్నాకు దిగారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రవళిక మృత దేహం తరలింపును అడ్డుకుంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మెరుపు ధర్నాకు దిగారు. అశోక్ నగర్ లో ఆత్మహత్య చేసుకున్న ఆడబిడ్డ ప్రవల్లిక తరపున న్యాయం కావాలని వేల గొంతులు నినదిస్తున్నా, కేసీఆర్ చెవికి వినబడటం లేదు. పెద్దమనిషి పాలనలో మనుషుల ప్రాణాలకు విలువ లేదు. రాక్షస పాలనలో హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు తప్ప యువతకు భవిత లేదు. గ్రూప్-2 అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్యపై గవర్నర్ తమిళిసై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవళిక మృతిపై 48 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. నిరుద్యోగ యువతి, యువకులు అధైర్య పడొద్దని గవర్నర్ కోరారు. అశోక్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రవళిక పోటీ పరీక్షలకు సిద్ధపడుతోంది. శుక్రవారం ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకుంది. ప్రవళిక ఆత్మహత్య తర్వాత పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# భద్రాద్రిలో నేటి నుంచి శరన్నవరాత్రి

## ఆదిలక్ష్మిగా దర్శనమివన్నున్న అమ్మవారు

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



భద్రాచలం,అక్టోబర్14 : భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో శరన్నవరాత్రి సందడి మొదలయ్యింది. నేటినుంచి అం టే ఆదవారం 15 వతేదీ నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో రమాదేవి ప్రకటించారు. తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కలిగించనున్నారు. 16న సంతానలక్ష్మి, 17న గజలక్ష్మి, 18న ధనలక్ష్మి , 19న ధాన్యలక్ష్మి, 20న విజయలక్ష్మి, 21న ఐశ్వర్యలక్ష్మి, 22న వీరలక్ష్మి, 23న మహాలక్ష్మి, 24 (విజయదశమి)న నిజరూపలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తారు. ఇదేరోజున ఆలయ అర్చకులు సంక్షేప రామాయణ హవన పూర్ణాహుతి, మహా పట్టాభిషేకం, విజయోత్సవం, శమీ పూజ, ఆయుధ పూజ, శ్రీరామ లీలా మహోత్సవం నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు భక్తులు శ్రీమద్రామాయణ పారాయణం పఠించనున్నారు. దశమి రోజున పట్టాభిషేకం, సంక్షేప రామాయణ హవనం చేయించుకునేందుకు ఆలయ అధికారులు భక్తులకు అవకాశం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ 3:30 నుంచి 4:30 గంటల వరకు జరిగే కుంకుమార్చనలో మహిళా భక్తులు పాల్గొనవచ్చు. దేవస్థాన ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఏర్పాట్లను ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఈఈ రవీందర్ రాజు పర్యవేక్షించనున్నారు. 28 ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ రోజు సందర్భంగా భద్రాద్రి ఆలయ సన్నిధిలో ఆలయ అధికారులు, అర్చకులు 'శబరి స్మృతియాత్ర' నిర్వహించనున్నారు. ఇదే రోజు పాక్షిక చంద్రగ్రహణం కారణంగా అర్చకులు సాయంత్రమే ఆరాధన, దర్బార్ సేవ, చుట్టు సేవను పూర్తి చేసి ఆలయ కవాట బంధనం (ఆలయ తలుపులు మూయడం) చేస్తారు. 29వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు తిరిగి ఆలయ తలుపులు తెరుస్తారు. ఆలయ సంప్రోక్షణ చేస్తారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిస్తారు.

# ఫెయిల్ అయిన బస్సుకు బ్రేకులు

## తప్పిన ప్రమాదం.. ప్రయాణికులు సురక్షితం

హైదరాబాద్,అక్టోబర్14 : హైదరాబాద్ లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం తప్పింది. కోటి నుండి పటాన్ చెరువు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. సరిగ్గా కేబీఆర్ పార్క్ వద్దకు రాగానే గమనించిన డ్రైవర్ చాకచక్యంగా.. ఎవరికి హాని కలగకుండా పార్క్ వైపు ఉన్న ఫుట్?పాత్ పై బస్సును ఆపాడు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారుగా 45 మంది ప్రయాణికులు ఉన్నట్లు బస్సు డ్రైవర్ వెంకటేష్ గౌడ్ తెలిపాడు. ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ అయ్యాయన్న విషయాన్ని గమనించి ప్రాణపాయం నుంచి తప్పించగలిగాడు. దీంతో డ్రైవర్ వెంకటేష్ గౌడ్ సమయస్ఫూర్తిని పలువురు ప్రయాణికులు అభినందించారు.

# పొన్నాలతో కెటిఆర్ బృందం భేటీ



హైదరాబాద్,అక్టోబర్14 : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. నేతలు.. ఆ గట్టు నుంచి ఈ గట్టుకు దాటి పోతున్నారు. తాజాగా కాంగ్రెస్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య హస్తానికి గుడ్‌బై చెప్పారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాజీనామా చేసి కొన్ని గంటలైనా గడవక ముందే బీఆర్ఎస్ పెద్దలు సంప్రదింపులు జరిపి.. కారెక్కించడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. మంత్రి కేటీఆర్ స్వయంగా పొన్నాల ఇంటికి వెళ్లి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించారు. మంత్రి ఆహ్వానాన్ని పొన్నాల కూడా స్వాగతించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు. పొన్నాలతో భేటీ తర్వాత కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బలహీన వర్గాల బలమైన గొంతుక పొన్నాలను బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించాను. సానుకూలంగా స్పందించారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే వచ్చాను. సీఎం కేసీఆర్‌ను పొన్నాల కలుస్తారు. ఈనెల 16న జనగామలో జరిగే బహిరంగ సభలో పార్టీలో చేరాలని కోరాను. సీఎంను కలిశాక ఆయనే పూర్తి వివరాలు చెబుతారు. బీఆర్ఎస్‌లో పొన్నాలకు సముచిత గౌరవం ఇస్తాం. పొన్నాలపై పీసీసీ చీఫ్ చేసిన కామెంట్స్ బాధాకరం. బలహీన వర్గాల నేత వయసులో పెద్ద అలాంటి నేతపై రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌ను ఛీదరించుకుంటున్నారు. పార్టీలు మారిన నేతనే నీతులు చెబుతున్నారు. 40 ఏళ్లు పని చేసిన నేతకు ఇలాంటి అవమానాలు జరిగితే ఆ పార్టీలో ఎలా కొనసాగుతారు. పొన్నాలను పట్టుకుని సచ్చేముందు అని చిల్లర మాటలు ఎలా మాట్లాడుతారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో భేటీ తర్వాత పొన్నాల మీడియాతో మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పై మండిపడ్డారు. రాజకీయాల్లో పదవులు కో-ఆర్డినేషన్ కోసం మాత్రమే. రేవంత్ లాంటి దౌర్భాగుడి గురించి నేను మాట్లాడాను. కాంగ్రెస్ పార్టీని రేవంత్ లాంటి వాళ్లు భ్రష్టు పట్టిస్తున్నారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి వచ్చాక అయన ఎమ్మెల్యే గా ఎందుకు గెలవలేదు?, పార్టీలో నేనొక్కడ్నే ఓటమి పాలయ్యానా?, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ భార్య ఓడిపోలేదా?, అవమానాన్ని భరించలేకే పార్టీని వీడా. బీఆర్ఎస్‌లో చేరాలని కేటీఆర్ నన్ను కోరారు. రేపు సీఎం కేసీఆర్‌ను కలిసిన తర్వాత అన్ని వివరాలు చెప్తానని పొన్నాల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. జనగామ బీఆర్ఎస్ టికెట్ పొన్నాలకు ఇవ్వొచ్చని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే బీసీ నాయకుడ్ని కలిసినట్లు పొలిటికల్‌గా చర్చ నడుస్తోంది. పొన్నాల బీసీ నాయకుడు కావడం.. పైగా రాజకీయ అనుభవం కలిగిన నేత అయి ఉండడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశంగా భావిస్తోంది. పైగా గత కొద్ది రోజులుగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి-పల్లా రాజేశ్వర్‌రెడ్డి మధ్య సీటు పంచాయితీతో కేడర్ అయోమయానికి గురైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయానికి ఎలాంటి తలనొప్పులు వస్తాయోనని గులాబీ పార్టీ అనుమానిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా పొన్నాలకు సీటు ఇస్తే బాగుంటుందని బీఆర్ఎస్ ఆలోచన చేస్తోంది. ఇదలా ఉంటే పొన్నాలను బీఆర్ఎస్ లోకి రావాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. మరి ఏం జరగబోతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని, రేపు సీఎంను కలిసి తర్వాత తుది నిర్ణయం ప్రకటిస్తానని పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. కేటీఆర్ వచ్చి తనను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు.

# ఈనెల 16న బీఆర్ఎస్ లోకి పొన్నాల

## సిఎం కేసీఆర్ బహిరంగ సభలో పార్టీలో చేరిక

హైదరాబాద్,అక్టోబర్14 : మంత్రి కేటీఆర్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు పీసీసీ మాజీ చీఫ్, మాజీ మంత్రి పొన్నాలను స్వయంగా ఇంటికి వెళ్లి కలిసారు. బీఆర్ఎస్ పార్టీలోకి రా వాలని ఆహ్వానించారు. దీంతో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కూడా అంగీకరించారు. మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎల్‌లోకి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేరునున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఈనెల 16న సీఎం కేసీఆర్ బహిరంగ సభలో పొన్నాల పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. పొన్నాలకు పార్టీలోకి రావాలని ఆహ్వానించామని అన్నారు. పార్టీలో చేరేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారని కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. ఆయనకు గౌరవం, ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. పొన్నా లకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 16న జరిగే కేసీఆర్ సభలో ఆయన పార్టీలో చేరుతారని మంత్రి కేటీఆర్ మీడియా ద్వారా తెలిపారు. దీంతో పొన్నాల బీఆర్ఎస్ కండువాకప్పుకోవడం ఖాయమైంది.. దీంతో బీఆర్ఎస్ కు బలమే అని చెప్పాలి. అయితే పొన్నాల కాంగ్రెస్‌ని వదిలి బీఆర్ఎస్ లో చేరుతారనే వార్తలు కూడా గుప్పుమన్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నాలపై ఫైర్ అవుతున్నారు. 40 ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇప్పుడు వీడటం ఏంటని పొన్నాల పై మండిపడుతున్నారు.

# ప్రవళిక ఆత్మహత్యపై రాజకీయ దుమారం

నీ ప్రయాణం ముగిస్తావా? భగవంతుడు నీ ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ.. యువతీ, యువకుల్లారా! ఆత్మహత్యలు వద్దు.. మీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు! మన భవిష్యత్తుతో చెలగాటం ఆడిన ఈ నక్కలు ఎక్కడ నక్కినా గుంజుకొచ్చి దోషులుగా నిలబెడదాం. వీళ్ళ నక్క జిత్తులను నడి రోడ్డులో నిలబెట్టి తరిమికొడదాం అంటూ రేవంత్ ట్వీట్ చేశారు. అయితే ప్రవళిక ఆత్మహత్యపై రాజకీయాలు తగవని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణలో లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? ఎంపీగా ఓడిన మీకు ఆగమేఘాలపై ఎమ్మెల్సీ పదవి ఇచ్చి భర్తీ చేయడమా!? లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడమా!? లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేక విద్యార్థుల ఉసురుపోసుకోవడమా!? ఉత్త మాటలు? ఎదురు దాడులు కాదు? ఎన్ని లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారో, ఎన్ని లక్షల ఖాళీలు ఉన్నాయో, ఆ ఖాళీలు ఎందుకు భర్తీ చేయలేదో శ్వేతపత్రం విడుదల చేయించండని అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి ట్విట్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కవిత కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'బతుకమ్మ చేస్తాము.. బాధను కూడా పంచుకుంటాము.. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కించపరచడం ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం... ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే సానుభూతి వ్యక్తం చేయడం పోయి రాజకీయం చేయడం మీ విధానమా అంటూ ప్రశ్నించారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం విచారకరం. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదు.. నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో ఏ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ జారీ అయినా దాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేసింది వాస్తవం కాదా? మీ కుట్రలకు బద్దలు కొట్టి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ గారిది. చివరికి గ్రూప్ -2ను వాయిదా వేయాలని మీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ బాబు అసెంబ్లీలో డిమాండ్ చేయడమే కాకుండా మీరు కూడా డిమాండ్ చేయలేదా? శవాల మీద పేలాలు ఏరుకోవడం మీకు, మీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. హత్య చేసిన వాళ్లే ఓదార్చుతున్నట్లు ఉంది మీ వ్యవహార శైలి. మీ ఆవేదన బూటకం... మీ ఆందోళన నాటకం అంటూ కవిత ట్వీట్ చేశారు. అలాగే విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్యపై వైఎస్సార్టీపీ అధినేత్ర వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉద్యోగాలు లేక ప్రవళిక లాంటి అమ్మాయి ఉరి వేసుకొని బలవన్మరనానికి పాల్పడుతుంటే.. కేసీఆర్‌ను చూసి ఓటెయ్యండని ఎలా అడుగుతున్నారు? ఉద్యోగం సాధించి వస్తానమ్మా అని పట్నం వెళ్లిన బిడ్డ విగతజీవిగా వస్తే ఆ తల్లిదండ్రుల గుండె కోత ఎలా ఉంటుందో తెలుసా మీకు. ప్రవళికది ఆత్మహత్య కాదు.. మీ సర్కార్ చేసిన హత్య. నష్ట జాతకురాలు ప్రవళిక కాదు.. అన్ని అధికారాలున్నా నిరుద్యోగుల కోసం ఏం చేయలేని పాలకులు నష్ట జాతకులు. ఉద్యోగాలకు సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వడం చేతకాలేదు.. ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించడం చేతకాలేదు. ఏం చూసి మిమ్మల్ని మళ్లీ ఎన్నుకోవాలి.. ఇంటికో ఉద్యోగం అని చెప్పి మోసం చేసినందుకా.. నిరుద్యోగ భృతి అని దొంగ హామీ ఇచ్చినందుకా.. అంగట్లో సరుకుల్లా టీఎస్పీఎస్సీ పేపర్లు అమ్ముకున్నందుకా.. పేపర్ లీకులు, పరీక్ష వాయిదాలు, కేసులు, కోర్టులు.. మీ పాలనలో నిరుద్యోగుల దుస్థితి ఇది. గద్దెనెక్కిన నాటి నుంచి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉద్యోగం లేక ప్రాణాలు తీసుకుంటున్న చెట్టంత బిడ్డలని కోల్పోతున్న ఆ తల్లిదండ్రుల ఉసురు మీకు, మీ సర్కార్‌కు తగలక మానదు అంటూ షర్మిల ట్వీట్ చేశారు. ఇదిలావుంటే చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి ప్రవళిక క్యారెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక క్యారెక్టర్‌పై జరుగుతున్న దుష్ప్రచారంపై రేణుక చౌదరి మండిపడ్డారు. ప్రవళిక క్యారెక్టర్‌పై జరుగుతున్న దుష్ప్రచారంపై ఏసీపీ యాదగిరిని తీవ్రంగా హెచ్చరించారు.

# ప్రజాక్షేత్రంలో పోరాడాలి

## రేగాకాంతారావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఘాటు వ్యాఖ్యలు

## పరుష పదజాలంతో తీవ్ర విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్14 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం వీరయ్య విరుచుకుపడ్డారు. తనని దసరా బుల్లోడు సంక్రాంతి గంగిరెద్దుగా అభివర్ణించడంతో పరుష పదజాలంతో ప్రశ్నించారు.రేగా కాంతారావు నువ్వు గెలిచింది ఎక్కడా.. కాంగ్రెస్ పార్టీలో గెలిచి డబ్బులకి అమ్ముడుపోయిన నువ్వా నన్ను విమర్శించేదంటూ మండిపడ్డారు. నీకు సిగ్గు లజ్జ ఉంటే ప్రజాక్షేత్రంలో పోరాడాలని అన్నారు. భద్రాచలానికి నువ్వు కానీ, నీ ముఖ్యమంత్రి గాని, నీ పార్టీ గాని ఏం చేశారని ప్రశ్నించారు. ఐదు పంచాయతీల విషయంలో ఏం పోరాడారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ పై కూడా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక మంత్రివైనా నువ్వు కేవలం నీ నియోజకవర్గానికి మాత్రమే నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుంటున్నారని వీరయ్య ఆరోపించారు. భద్రాచలం గాలికి వదిలేసిన మీరు ఏ మొహం పెట్టుకొని భద్రాచలం వస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా తెల్లం వెంకటరమణ ప్రశ్నిస్తూ.. గత ఎన్నికల్లో ఓడిపోయిన మీరు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఒక్కసారైనా ముఖ్యమంత్రిని కలిసి నిధులు ఏమైనా అడిగారా అని ప్రశ్నించారు. రేగా కాంతారావు ఏమాత్రం సిగ్గు లేకుండా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని పోదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనని.. రేపు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. అప్పుడు నీ అక్రమ సంపాదన, భూదందాల సంగతి చూస్తామని తెలిపారు. తాను పుట్టింది కాంగ్రెస్ పార్టీలోనని, చచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీలోనే.. రోజుకొక పార్టీ కండువా మార్చే మీరా నన్ను విమర్శించేది అని దుయ్యబట్టారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నాయకుడుగా నిలబడింది తాను మాత్రమేనని పోదెం వీరయ్య అన్నారు. కేసీఆర్ డబ్బులకి కక్కుర్తి పడి పార్టీ మారింది రేగా కాంతారావు, రోజుకు ఒక పార్టీ మారే వ్యక్తి తెల్ల వెంకట్రావు.. వీరు నన్ను ఓడిస్తారా వాళ్లకి డబ్బుంటే నాకు ప్రజాబలం ఉందని పోదెం వీరయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తాం

## వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవు

## ఎరువుల సమస్యను తీర్చింది మోడీనే

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్14 : మోడీ సర్కార్ రాకముందు దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత ఉండేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని తెలిపారు. రామగుండం ఎంటీపీసికి మోడీనే శంఖుస్థాపన చేశారు, ప్రారంభం చేశారని కేంద్రమంత్రి అన్నారు. ఎరువుల సమస్యను తీర్చింది మోడీనేనని.. కొరత, కోతలు లేని నూతన భారతావనిని మోడీ ఆవిష్కరించారని పేర్కొన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు ఎరువుల మీద 2 లక్షల సబ్సిడీ కేంద్రం ఇస్తుందని తెలిపారు. ఎరువుల పరిశ్రమ, ప్రాజెక్ట్ ప్రారంభానికి మోడీ వస్తే కేసీఆర్ ఫాంహౌస్, ప్రగతి భవన్ లో పడుకున్నాడని విమర్శించారు.కొడుకు సీఎం, అయన జాతీయ నేత కావాలని శ్రద్ధ తప్ప కేసీఆర్ కి తెలంగాణ ప్రజల పై లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఓట్ల పైన ధ్యాస తప్ప తెలంగాణ అభివృద్ధి పై ఆయనకు చితశుద్ది లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫిజిబిలిటీ కాదు దాన్ని మెంటైన్ చేయలేమని అంటున్నారని తెలిపారు. ఇంజనీర్లను పక్కన పెట్టి ఫాంహౌస్ ఇంజనీర్ గా మారి తెలంగాణ ప్రాజెక్ట్ లను కేసీఆర్ ముంచుతున్నాడని దుయ్యబట్టారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆలస్యానికి కారణం కేసీఆరేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలి అంటే నదుల అనుసంధానం జరగాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలుగా మారాయని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాల్సి ఉందని కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని.. రాజకీయ వ్యవస్థను కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అప్పు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని కిషన్ రెడ్డి తెలిపారు. 7 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని.. కేంద్రం చిత్తశుద్ధితో సహకారం చేస్తుంటే వీళ్ళు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే.. బీజేపీ అధికారంలోకి వస్తే రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనవరి ఒకటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తాయని తెలిపారు. రైతు రాజ్యాన్ని తెలంగాణలోతీసుకొస్తాం కేసీఆర్ లాగా ఎకరానికి కోటి రూపాయలు వస్తున్నాయని మభ్య పెట్టమన్నారు.

# అభివృద్ధి చేయడంలో చైనాకు డేంగ్ జియో పింగ్..

- తెలంగాణలో కేసిఆర్ ఆదర్శం
- ఇండియా - చైనా మిత్ర మండలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు




హైదరబాద్ అక్టోబర్ 14( ప్రజా మంటలు) : ప్రపంచ శాంతి ఎంతో అవసరమని, విద్వేషాలకు తావివ్వకూడదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఖైరతాబాద్ లోని విశ్వేశరాయ భవన్ లో జరిగిన ఇండియా - చైనా మిత్ర మండలి జాతీయ స్థాయి సదస్సులో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచంలో కొన్ని దేశాల మధ్య ఘర్షణలు జరుగుతుండడం బాధాకరమని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఘర్షణలు ఘర్షణ లవల్ల విధ్వంసం జరగడం తప్ప సాధించేది ఏది ఉండదని ఆయన అన్నారు.ఏ దేశమైనా ఏ రాష్ట్రమైనా శాంతియుత వాతావరణం ఉంటే అభివృద్ధి సాధ్యమని వినోద్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉండడం వల్ల ప్రపంచ దేశాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని వినోద్ కుమార్ వివరించారు.ప్రభుత్వాల తీరు ఎలా ఉన్నా, చైనా, ఇండియా ప్రజలు మాత్రం చిరకాల మిత్రులు అని వినోద్ కుమార్ అన్నా రు. ప్రణాళికా బద్ధంగా చైనా దేశాన్ని అభివృద్ధి చేయడంలో డెంగ్ జియో పింగ్ ఆదర్శంగా నిలిచారని.. అదే బాటలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని వినోద్ కుమార్ పేర్కొన్నారు.ఇండియా - చైనా మిత్ర మండలి జాతీయ అధ్యక్షుడు భాస్కరన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జగ్జిత్ సింగ్, రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, పర్వత రెడ్డి, నిఖిలేశ్వర్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారంతోనే ప్రవళిక ఆత్మహత్య

- ప్రేమ వ్యవహారంతోనే ప్రవళిక ఆత్మహత్య
- ఆమె ఏనాడూ గ్రూప్ పరీక్షలు రాయలేదు
- సూసైట్ లెటర్, సిసి పుటేజీల పరిశీలన
- హైదరాబాద్ నగర సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు
- ప్రవళిక మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఖర్గే,రాహుల్ ట్వీట్

హైదరాబాద్,అక్టోబర్14 : ప్రవళిక ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు తేల్చారు. అంతేగాకుండా ఆమె గ్రూప్ పరీక్ష ఎప్పుడూ రాయలేదని తెలిపారు. ప్రవళిక ఆత్మహత్య కారణాలపై హైదరాబాద్ నగర సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు మీడియాకు వెల్లడించారు. 15 రోజుల క్రితమే హాస్టల్ లో చేరిందని చెప్పారు. ఆమె ఇప్పటి వరకూ గ్రూప్-2 సహా ఎటువంటి పోటీ పరీక్షలు రాయలేదని, ఆమె ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణం అని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఆమె ఆత్మహత్య చేసుకున్న రూమ్‌లో సూసైడ్ నోట్ దొరికిందని తెలిపారు. ఆమె ఫోన్, సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆమె శివరామ్ రాథోడ్‌తో చాటింగ్ జరిపినట్లు ఆధారాలు లభించాయని డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రవళిక ప్రేమ వ్యవహారం ఆమె తల్లిదండ్రులకు కూడా తెలుసునని చెప్పారు. శిరామ్ రాథోడ్ కు మరో యువతితో ఎంగేజ్ మెంట్ అయిందన్నారు. ప్రవళిక సూసైడ్ నోటును పరీక్షించేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపామని, నివేదిక ఆధారంగా శివరామ్ రాథోడ్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రవళిక ఆత్మహత్యపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయొద్దని కోరారు. ప్రవళిక ఆత్మహత్యపై సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు క్లారిటీ ఇచ్చారు. ప్రేమ వ్యవహారం కారణంగాప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ప్రేమ వ్యవహారం తల్లిదండ్రులకు కూడా తెలుసున్నారు. ప్రవళిక రాసిన సూసైడ్ నోట్ దొరికిందని, దాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామన్నారు. రిపోర్ట్ ఆదారంగా శివరాంపై చర్యలు తీసుకుంటామని డీసీపీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శివరాం అనే వ్యక్తితో ప్రవల్లిక ప్రేమలో ఉందని, కోస్గి మండలానికి శివరాంకు ఈ మధ్య మరో యువతితో నిశ్చితార్థం జరిగిందన్నారు. ఈ విషయం తెలిసి మనస్థాపం చెందిన ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. నిన్న ఉందయం బాలాజీ దర్శన్ హోటల్లో వీరిద్దరూ టిఫిన్ చేశారని, ఆ సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలించామన్నారు. ప్రవళిక మరణానికి, పరీక్షల వాయిదాకి సంబంధం లేదన్నారు. ప్రేమ వ్యవహారమే సూసైడ్‌కు కారణమన్న డీసీపీ వెంకటేశ్వర్లు, శివరాం రాథోడ్ అనే యువకుడితో ప్రతి రోజు ఫోన్ కాల్ మాట్లాడేదన్నారు. గతరాత్రి కూడా శివరాం రాథోడ్ తో మాట్లాడినట్లు, ఆమెతో పాటు రూంలో ఉన్న స్టూడెంట్లు తెలిపారని డీసీపీ వెల్లడించారు. 15 రోజుల క్రితమే హాస్టల్ లో చేరిందని, ఇప్పటి వరకు ఎలాంటి పోటీ పరీక్షలు రాయలేదని స్పష్టం చేశారు. సూసైడ్ లేఖలో 'అమ్మానాన్న నన్ను క్షమించడి. నా కాళ్లు కింద పెట్టకుండా చూసుకున్నారు. ఫణి అమ్మానాన్నను జాగ్రత్తగా చూసుకో' అని రాసినట్లు డీసీపీ తెలిపారు. అయితే ప్రవళికది ఆత్మహత్య కాదని ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనంటూ కాంగ్రెస్, బీజేపీ ఆరోపించాయి. విపక్షాల ఆరోపణలను బీఆర్ఎస్ తిప్పికొట్టింది. ప్రవళిక వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుంటే దానికి ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు కాంగ్రెస్, బీజేపీ శవరాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అటు ప్రవళిక ఆత్మహత్యపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ట్వీట్ చేశారు. హైదరాబాద్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమని, అది ఆత్మహత్య కాదని అది హత్యే అని ఆరోపించారు. తెలంగాణ యువత నిరుద్యోగంతో విలవిల్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉద్యోగాల క్యాలెండర్‌ను విడుదల చేసి, ఒక నెలలో యూపీఎస్సీ తరహాలో టీఎస్పీ ఎస్సీని పునర్వ్యవస్థీకరిస్తుందని, 2 లక్షల ప్రభుత్వ పోస్టులను భర్తీ చేస్తుందని హామీనిచ్చారు. అంతకుముందు ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడడంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ప్రవల్లిక మృతదేహాన్ని తరలించకుండా అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసు కుంది. భారీ బందోబస్తు మధ్య ప్రవల్లిక మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని స్వగ్రామం వరంగల్ జిల్లాలోని బిక్కాజి పల్లికి తరలించారు. బిక్కాజిపల్లిలో ప్రవల్లిక అంత్యక్రియలు జరిగాయి. కొందరు ప్రవళిక ఆత్మ హత్యను అదనుగా భావించి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి, రాళ్లు రువ్వడం, ప్రభుత్వ ఆస్తులను డ్యామేజ్ చేశారనిపోలీ సులు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపు తున్న వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రవ ళిక మరణాన్ని రాజకీయం చేయొద్దని పోలీసులు తెలిపారు. ప్రవల్లిక ఆత్మహత్యపై 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, టీఎస్పీఎస్సీ కార్యదర్శి లను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడటంతోనే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందనితోటి అభ్యర్థులు, అక్కడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. స్థానికులు, హాస్టల్ సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని తరలించేందుకు ప్రయత్నించారు. భారీగా చేరుకున్న అభ్యర్థులు పోలీసులు ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అభ్యర్థులు అడ్డుకోవడంతో అర్ధరాత్రి వరకు హాస్టల్‌లోనే మృతదేహం ఉండిపోయింది. విషయం తెలుసుకున్న బీజేపీ లీడర్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బీజేపీ సీనియర్ లీడర్ లక్ష్మణ్, బండారు విజయలక్ష్మి నిరసనల్లో పాల్గొన్నారు. రాత్రి రెండు గంటల వరకు ఈ హైడ్రామా కొనసాగింది. ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రూప్స్ అభ్యర్థులు నినాదాలు చేశారు. ఆమెకు న్యాయం చేసే వరకు అక్కడే ఉంటామని భీష్మించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆందోళనకారులతో పోలీసులు మాట్లాడుతూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వాళ్లు వెనక్కి తగ్గలేదు. పరిస్థితి చేయిదాటిపోతుం డటంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. నిరసనకారులను చెదరగొట్టారు. ప్రతిగా ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఇలా టెన్షన్ వాతావరణంలోనే ప్రవళిక మృతదే హాన్ని పోలీసులు తరలించారు. గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రవళిక పేరు మీద ఓ సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో తిరుగుతోంది. అమ్మా నన్ను క్షమించండీ అంటూ మొదలు పెట్టిన లేఖలో చాలా అంశాలు ప్రస్తావించింది. తాను నష్టజాతకురాలిని అని తన వల్ల పేరెంట్స్‌కు ?ప్పుడూ బాధలే అని చెప్పుకొచ్చింది. మీకు నేను చాలా అన్యాయం చేశానని ఎవరూ ఏడవొద్దని చెప్పిన ప్రవళిక..తన కాలు కిందపెట్టకుండా చూసుకున్న అమ్మకు ధన్యవాదాలు చెప్పింది. అమ్మ కోసం ఏం చేయలేకపో తున్నానని క్షమించాలని కోరుతూ లేఖ ముగించింది. ఉద యాన్నే ప్రవళిక బంధువులు హైదరాబాద్ వచ్చారు. గాంధీ ఆసుపత్రిలో ఆమె మృతదేహాన్ని చూసిన తల్లి కుప్పకూలిపో యారు. ఆమెను ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు. ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకొని తలెత్తుకొని వస్తుందని అనుకుంటే ఇలా విగత జీవిగాపడిఉండటంచూసిబంధువులుతట్టుకోలేకపోయారు.

# హామీలు నెరవేర్చలేదు

- సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి
- మంచిర్యాలలో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు



మంచిర్యాల,అక్టోబర్14 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పై చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ ఎన్నికల్లోనైనా వామపక్ష పార్టీలు ప్రజా ఎజెండాను అమలు చేస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు వామపక్షాల మద్దతు తీసుకొని.. మరోవైపు కేసీఆర్ హడావిడిగా అభ్యర్థులను ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో మహాకూటమి ఏర్పాటులో జాప్యం జరగడంతో తమ పార్టీకి నష్టం జరిగిందని చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీతో మంతనాలు జరుపుతున్నామని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఐదు అసెంబ్లీ సీట్లు అయిన బెల్లంపల్లి, హుస్నాబాద్, మునుగోడు, కొత్తగూడెం, వైరా అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని ప్రతిపాదించామన్నారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. నరేంద్ర మోడీ నల్లధనం వెలికితీత, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన నేటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఫలాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సమగ్ర సర్వే చేసిన కేసీఆర్ ప్రజా ఆస్తులను దోచుకుంటున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో చట్టాలను చుట్టాలుగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని చాడ వెంకట రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పోటీ పరీక్షలను వాయిదా వేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ కేసీఆర్ రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ధరణి పోర్టల్ దరిద్రపు పోర్టల్ గా ఉంది, ధరణి పోర్టల్ కి వైరస్ పట్టిందని దుయ్యబట్టారు. మతోన్మాద, దోపిడీ పాలన నుండి తెలంగాణ ప్రజలను రక్షించేందుకే లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ఏర్పాటు అయ్యే కూటమిని గెలిపించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.

# సొంత పార్టీ నేతలే ఎమ్మెల్యేపై తిరుగుబాటు

హైదరాబాద్,అక్టోబర్14 : టికెట్ ప్రకటించాక రెట్టించిన ఉత్సాహంతో ఉండాల్సిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెగ టెన్షన్ పడుతున్నారట. సిట్టింగ్ ఎమ్మెల్యేకే అధినేత మళ్ళీ టికెట్ ఖరారు చేసినా సొంత పార్టీ నేతల నుంచి సహకారం కరువైందట.విచిత్రమేంటంటే టికెట్ ఎనౌన్స్ అయి ఇన్నిరోజులైనా, ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా పటాన్‌చెరులో ఆశావహుల ప్రయత్నాలు మాత్రం ఆగడంలేదు. దీంతో ఇదెక్కడి గోలని కిందామీదా పడుతున్నారట ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ అభ్యర్థికీ లేని కష్టాలు పటాన్‌చెరు ఎమ్మెల్యేకి ఎదురవుతున్నాయి. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేస్తుంటే ఎలా సముదాయించాలో తెలీడంలేదట ఎమ్మెల్యేకి. పటాన్‌చెరు బీఆర్ఎస్ టికెట్‌కోసం నీలం మధు కూడా పోటీపడ్డారు. టికెట్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేసిన మధు.. ఎంతో డబ్బు కూడా ఖర్చు పెట్టుకున్నారంటున్నారు ఆయన అనుచరులు. కానీ చివరికి సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ప్రకటించినా నీలం మధు తగ్గేదే లేదంటున్నారు. టికెట్ ప్రకటన తర్వాత నియోజకవర్గంలో మధు ఇంకాస్త స్పీడ్ పెంచటం మహిపాల్‌రెడ్డికి తల్నొప్పిగా మారింది. నీలం మధుకే టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఏదో ఒక కార్యక్రమం చేస్తూనే ఉన్నారు ఆయన అనుచరులు. పార్టీ పెద్దలు బుజ్జగించే ప్రయత్నం చేసినా టికెట్ విషయంలో పంతం వీడటం లేదట నీలం మధు. ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవటంతో తన సామాజికవర్గం మద్దతు కూడగట్టుకుంటున్నారాయన. పార్టీపై నమ్మకం ఉందంటూనే 16వ తేదీదాకా వేచిచూస్తానంటున్నారు నీలం మధు. అప్పటికీ అధినాయకత్వం స్పందించకపోతే వేరే పార్టీ లేదంటే ఇండిపెండెంట్‌గానైనా పోటీలో ఉంటానని చెబుతున్నారు. ముదిరాజ్ నేత పెట్టిన డెడ్‌లైన్‌పై బీఆర్ఎస్ పార్టీలో చర్చ జరుగుతోంది. కీలక సామాజికవర్గానికి చెందిన నాయకుడు కావటం, మాస్ ఫాలోయింగ్ ఉండటంతో మధు విషయంలో ఎమ్మెల్యే వర్గం కాస్త టెన్షన్‌తోనే ఉందంటున్నారు.నీలం మధుకి పార్టీలోనే కొందరు నేతలు మద్దతిస్తుండటంతో ఎమ్మెల్యే శిబిరంలో గుబులు మొదలైంది. మధు పార్టీ వీడితే ఆయన వెంట కొందరు నేతలు వెళ్లే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. పటాన్‌చెరు బీఆర్ఎస్ టికెట్‌కోసం గట్టి పోటీ ఉందని తెలిసినా.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నీలం మధు విషయంలో నాయకత్వం అలర్ట్‌గా లేకపోవడం వల్లే ఇప్పుడీ పరిస్థితి వచ్చిందంటున్నాయట పార్టీ శ్రేణులు. నేతలు చీలిపోవడానికి ఎమ్మెల్యే వ్యవహారశైలే కారణమంటున్నారు కొందరు. పటాన్‌చెరులో అసంతృప్తనేతను పార్టీ నాయకత్వం చివరికి బుజ్జగిస్తుందా లేదంటే ఆయన తన దారి తాను చూసుకుంటారా అన్న ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్ అవుతుంది

- పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్
- మొదటి నుండి ఆయన గుణం అదే
- డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి పై మంత్రి ఎర్రబెల్లి తీవ్ర విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్14 : టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. జనగామ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్ అవుతుందని అన్నారు. పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి అని మొదటి నుండి ఆయన గుణం అదేనని తెలిపారు. డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. అలాంటిది కేటీఆర్ బాత్ రూం లు కడిగేదని అంటావా అని మండిపడ్డారు. గోడల మీద రాతలు రాసుకొనే బ్రతుకు నీది అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. సంవత్సరానికి ఒక పార్టీ మారే వ్యక్తివి నీవు అని మంత్రి ఎర్రబెల్లి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండంగల్ లో చిత్తుచిత్తుగా ఓడిస్తే, మల్కాజ్గిరి నుండి పోటీ చేశావని దమ్ముంటే రంగారెడ్డి నుండి పోటీ చేయమని అన్నారు. నువ్వు రెండు సార్లు, పొన్నాల రెండు సార్లు ఓడిపోయారు.. కానీ పొన్నాలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించినప్పటి నుండి ఘోరంగా పడిపోతుందని ఆరోపించారు. ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల అవుతుందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ మొత్తం పడిపోతుందని విమర్శించారు. సీనియర్ నాయకులు పొన్నాలను పార్టీ నుండి దూరం కొట్టడమే కాక నీచమైన మాటలు మాట్లాడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా 10 ఏండ్లు పార్టీని పట్టుకొని ఉన్న వ్యక్తి పొన్నాల అని అన్నారు. అలాంటి వ్యక్తిని తిట్టడం బాధాకరమని నువ్వు మధ్యలో వచ్చావ్, దందాలు చేసే బ్రోకర్ వి అని విమర్శలు గుప్పించారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఈ నెల 15న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయిందని, సభాస్థలి వేదిక పనులు రేపటి వరకు పూర్తవుతాయన్నారు. సీఎం కేసీఆర్ సభాస్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ కు లక్ష్మీ నియోజకవర్గమని, గతంలో 2014 ,2018 రెండుసార్లు హుస్నాబాద్ నుండి కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని బహిరంగ సభ ద్వారా ప్రారంభించారని గుర్తు చేశారు. మూడోసారి హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని మహిళలకు, వికలాంగులకు ప్రత్యేకమైన గాలరీలు ఏర్పాటు చేశామని, సభలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. కాగా కేసీఆర్ అంటే జనసునామీ. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ప్రసంగాలకు మైమరిచిపోని వారు లేరు. ఆయన ప్రసంగాలకు విపక్ష నేతలే అబ్బురపరడతారు. రెండు పర్యాయాలు జనరంజక పాలన అందించిన సీఎం కేసీఆర్‌కు మాత్రమే తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలుసని అన్ని రాజకీయ పార్టీల్లోని కొందరు నేతల అభిప్రాయం. 'మా వాళ్ల కంటే కేసీఆర్ 30-40 ఏండ్లు ముందుంటారు. కేసీఆర్‌ను పట్టుకోవటం.. అంచనా వేయటం అసాధ్యమైన విషయం. కేసీఆర్ అమ్ములపొదిలో ఉండే అస్త్రాలు, వాటికి వచ్చే జనామోదం మేము ఇప్పుడు కాదు ఉద్యమకాలం నుంచి చూస్తూనే

# కాంగ్రెస్ గ్యారెంటీలు, బీజేపీ హామీలను తలదన్నేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో!

ఉన్నాం. కేసీఆర్‌ను తట్టుకోవటం కష్టం' అని కాంగ్రెస్‌లోని తలపండిన ఓ సీనియర్ నేత ఇటీవల వారి పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనే కుండబద్దలు కొట్టారట. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాటకు కేసీఆర్ ఏ స్థాయిలో విలువ ఇచ్చి దాన్ని అమలు చేసేందుకు ఎంత వరకైనా వెళతాడని సదరునేత విశ్లేషించిన తీరుపై ఆ పార్టీలో ముసలం బయలుదేరిందని విస్తృత ప్రచారం సాగుతున్నది. సీఎం కేసీఆర్ వ్యూహాన్ని అంచనావేయటం విపక్షాలకు అంతుచిక్కదని మరోసారి స్పష్టమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాదు తొమ్మిదిన్నరేండ్ల పాలనలో చేపట్టిన విప్లవాత్మక చర్యలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చాయి. 2014, 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈసారి ఆచరించనున్నారు. ప్రచార షెడ్యూల్ ఖరారు కావటంతో బీఆర్ఎస్‌లో జోష్ నెలకొన్నది. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఎన్నికల స మరానికి సమాయత్తం చేయటంలో మంత్రుల పర్యటనలు తోడ్పాటును అందించాయి. ఎన్నికల షెడ్యూ ల్ విడుదల కావడంతో ప్రజలను పూర్తిగా బీఆర్ఎస్‌వైపు మళ్లించేందుకు కేసీఆర్ తనదైన వ్యూహంతో ఎన్నికల కదనరంగంలోకి అడుగిడబోతున్నారు. కేసీఆర్ 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చారు. కాంగ్రెస్ నేతల విషప్రచారంతో ఆయన 2018లో ప్రభుత్వాన్ని 7 నెలల ముందే రద్దు చేసి ప్రజల ముందుకు వెళ్లారు. ఎవరెన్ని చెప్పినా తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని రెండు ఎన్నికలు నిరూపించాయి. ఇప్పుడూ అదే చరిత్ర పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ సహా కాంగ్రెస్ పార్టీలోని అసలైన తెలంగాణవాదులు తమ ప్రయివేట్ చర్చల్లో విశ్లేషిస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన సరిగ్గా 15 రోజుల ముందు ప్రచారాన్ని ప్రారంభించారు. కేవలం 11 రోజుల వ్యవధిలోనే 107 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు నిర్వహించి రికార్డు సృష్టించారు. అలాగే 2018 ఎన్నికల సమయంలో 87 సభలు నిర్వహించారు. 2018 ఎన్నికల్లో సమయంలో ఒక రోజు (నవంబర్ 26, 2018వ తేదీన) 15 నియోజకవర్గాలను కవర్‌చేస్తూ 9 బహిరంగ సభల్లో పాల్గొని చేసిన ప్రసంగం దేశ ఎన్నికల చరిత్రలో రికార్డు సృష్టించింది. ఈ నెల 15 నుంచి సీఎం కేసీఆర్ ప్రారంభించే ఎన్నికల ప్రచారాన్ని తొలి విడతగా 17 రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. 17 రోజుల్లో 42 నియోజకవర్గాలు కవరవుతున్నాయి. ఇందులో గజ్వేల్ మినహా మిగితా 41 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో కేసీఆర్ పాల్గొనబోతున్నారు. నిన్నమొన్నటిదాకా కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన వారికి, ప్రత్యేకించి ఆయన ఆరోగ్యంపైనా ఇష్టారీతిగా మాట్లాడినవారికి ఈ షెడ్యూల్ చూసి మైండ్ బ్లాంక్ అవుతుందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. విపక్షాలు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకముందే తాము తొలి దశ ప్రచారం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

# ఆర్థిక ప్రగతికి అడ్డంకి ప్రపంచ తాజా పరిణామాలు

కరోనా ప్రభావం నుంచి కోలుకునే సమయంలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రపంచ ఆర్థిక వృద్ధికి గుదిబండలుగా మారాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వెల్లడించిన ప్రపంచ ఆర్థిక వృద్ధి సూచన ఈ విషయమే స్పష్టం చేసింది. ముందు ముందు ప్రపంచ ప్రగతి మరింత దిగజారనుందని ఆ సంస్థ అంచనా వేసింది. అది మాత్రమే కాదు, ఆర్థికవేత్తల విశ్లేషణలు, దేశాలు, ప్రాంతాల పని తీరు కూడా ఈ విషయాన్నే తెలియజేస్తున్నాయి. ఎలా చూసినా ఆర్థిక తిరగోమనమే కానీ పురోగతి కనిపించటం లేదు. గత ఏడాది ప్రపంచ వృద్ధి రేటు 3.5 శాతం ఉండగా ఇప్పుడు మూడు, వచ్చే ఏడాది 2.9 శాతానికి తగ్గుతుందని ఐఎంఎఫ్ తాజాగా చెప్పింది. రెండు వేల నుంచి 2019 వరకు సగటు వృద్ధి రేటు 3.8 శాతం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఐరోపాలో పెద్ద దేశమైన జర్మనీ పురోగమనం సంగతి అటుంచితే.. తిరోగమనం లోకి దిగజారుతుందనే భయాలు నెలకొన్నాయి. ధనిక దేశాల వృద్ధి రేటు గతేడాది 2.6 శాతం ఉండగా ప్రస్తుత సంవత్సరంలో 1.5, వచ్చే ఏడాది 1.4 శాతానికి దిగజారుతుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి రేటు 4.1 నుంచి నాలుగు శాతానికి తగ్గుతుందని అంచనా. ఇవన్నీ కూడా ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే ఉంటే అన్న ప్రాతిపదిక మీద చెప్పిన మాటలు. ఉక్రెయిన్ సంక్షోభం కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. ఐఎంఎఫ్ తాజా అంచనాలను రూపొందించే సమయానికి ఇజ్రాయిల్-పాలస్తీనా సంక్షోభం ఊహాలో కూడా లేదు. అమెరికా తన ఆయుధ పరిశ్రమలకు లాభాలను సమకూర్చేందుకు ప్రపంచంలో ఎప్పుడు ఏ మూలన చిచ్చు పెడుతుందో, అది అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలను ఎలా ప్రభావితం చేస్తుందో చెప్పలేము. ఇటువంటి స్థితిలో ఎగుమతుల మీద ఆశలు పెట్టుకున్న మనవంటి దేశాల పరిస్థితి అగమ్యగోచరం, దిగుమతులతో వాణిజ్య లోటు పెరుగుంది అన్నది వేరే చెప్పనవసరం లేదు. ఎగుమతుల్లో మిగులు ఉన్న చైనాకు వాణిజ్య మిగులు తగ్గవచ్చు తప్ప ఇప్పటికిప్పుడు లోటులో పడే అవకాశం లేదు. ఇక అమెరికా తన ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రపంచాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. వడ్డీ రేటును పెంచటంతో ప్రపంచంలోని డాలర్లన్నీ అమెరికాకు వెళ్లిపోతున్నాయి. డాలర్ విలువ పెరగటంతో అనేక దేశాల కరెన్సీలు తమ విలువను కోల్పోతున్నాయి. ఫలితంగా సగటు మనిషిపై పెద్ద భారాన్ని మోపుతోంది. 2022లో 8.7 శాతంగా ఉన్న ప్రపంచ ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతూ 2024లో 5.8 ఉంటుందని అంచనా. ఇది కూడా తక్కువేమీ కాదు. ఈ లెక్కన, ప్రపంచ ద్రవ్యోల్బణాన్ని రెండు శాతానికి పరిమితం చేయాలన్న లక్ష్యం అసలు ఎప్పటికైనా నెరవేరుతుందా? మన దేశంతో సహా అనేక దేశాలు తీవ్రమైన ఆర్థిక లోటు ఎదుర్కొంటున్నాయి. అమెరికాలో ఇది 8 నుంచి వచ్చే ఏడాదికి 7.4 శాతానికి, యూరప్‌లో అయితే 3.4 నుంచి 2.7 శాతానికి తగ్గుతుందని చెబుతున్నారు. మరోసారి ప్రపంచ మార్కెట్లో ఇంధన ధరల పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. ఎగుమతి దేశాలు తమను తాము కాపాడుకొనేందుకుఉత్పత్తి, సరఫరాను తగ్గించాలన్న నిర్ణయం దిగుమతి దేశాలకు పెద్ద దెబ్బ. ఒకవైపు రష్యా ఇంధన ఎగుమతులపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించి దాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నాయి. రష్యా నుంచి యూరప్‌కు ఇంధన సరఫరా చేసే పైప్‌లైన్లను ధ్వంసం చేయించింది అమెరికాయే అనేది బహిరంగ రహస్యమే. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని తన ఇంధనాన్ని ఎక్కువ ధరలకు యూరప్‌కు అంటగట్టే కుట్ర దీని వెనక ఉందని అంతర్జీతీయ పరిశీలకు అనుమానిస్తున్నారు. తన స్వార్ధమే తప్ప..తనను నమ్మిన దేశాలను నట్టేట ముంచటం అమెరికాకు ఆలవాటే. ఇప్పటికే యూరప్‌లోని ధనిక దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో సతమతమవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంత మేరకు తట్టుకోగలవు అన్నది ప్రశ్న. చివరకు సామాన్య ప్రజానీకం మీదే ఆ భారాలు మోపుతారన్నది వేరే చెప్పనవసరం లేదు. ఇప్పటికే ద్రవ్యోల్బణం పెరగటంతో వారు పొదుపు చేసుకున్న మొత్తాలు కరిగిపోయాయి. ప్రపంచమంతటా వాణిజ్యం నేల చూపులు చూస్తోంది. తగ్గుతున్న డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తిని తగ్గిస్తే నిరుద్యోగం మరింత ప్రబలుతుంది. ఫలితంగా గిరాకీ మరింత తగ్గి పరిస్థితి మరింతగా దిగజారుస్తుంది.

## భారత్‌లో పెరిగిన కుబేరులు..
## టాప్‌లో మళ్లీ అంబానీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : భారత్‌లో సామాన్యులు ఆదాయాలు లేక.. అధిక ధరలతో విలవిలలాడుతోంటే.. మరోవైపు కుబేరులు మాత్రం ఊహించని రీతిలో పెరిగిపోతున్నారు. సంఖ్యా, ఆదాయ పరంగాను భారీగా పెరిగారు. ఏటేటా వేల కోట్లు పోగేసుకుంటున్నారు. ఈ వారం మొదట్లో విడుదలైన '360 వన్ వెల్త్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ -2023 నివేదికలో ఈ విషయం వెల్లడయింది. ఆగస్టు 30 నాటి సంపద ఆధారంగా దేశ వ్యాప్తంగా 1,319 మందితో కూడిన ధనవంతుల జాబితాను హురున్ విడుదల చేసింది. లిస్టెడ్ కంపెనీల షేర్ ఆధారంగా, అన్‌లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి ఇన్వెస్టర్ రౌండ్‌ల విలువ ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. హురున్ రిపోర్ట్ ప్రకారం.. భారత్‌లో గత ఏడాది కాలంలో ప్రతి మూడు వారాలకు ఇద్దరు బిలియనీర్లు పుట్టుకొచ్చారు.ప్రస్తుతం దేశంలో 259 మంది బిలియనీర్లు ఉన్నారు. గత 12 ఏళ్లలో ఈ సంఖ్య 4.4 రెట్లు పెరిగింది. హురున్ జాబితాలో ఉన్నవారిలో 51 మంది సంపద వార్షిక ప్రాతిపదికన రెండింతలు పెరిగింది. గతేడాదిలో ప్రతీ 10 మందిలో ఎనిమిది మంది ఆదాయాలు పెరిగాయి. ఈ జాబితాలో గౌతం అదానీని అధిగమించి రిలయన్స్ ఇండిస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ అగ్రస్థానానికి చేరుకున్నారు. దీంతో భారత్‌లో మళ్లీ అత్యంత ధనవంతుడిగా అంబానీ నిలిచారు.

# ప్రాచీన శిల్ప కళకు ప్రతిరూపం శివాలయం
# శరన్నవరాత్రులకు సిద్ధమైన రామలింగేశ్వర ఆలయం

### అక్టోబర్ 15 నుండి దేవస్థానంలో ఉత్సవాలు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరీ తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామ లింగేశ్వరస్వాముల దేవాలయాలు, మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీభూతంగా నిలిచియున్న ధర్మపురి క్షేత్రం రాజం. గంభీర గౌతమీనదీ తీరాన వెలసి, అలనాటి శిల్పకళా చాతుర్యానికి ప్రతిబింబమై, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణమైనది ఈక్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామ లింగేశ్వరాలయం. సెప్టెంబర్ 26నుండి అక్టోబర్ 5 వరకు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు దేవస్థానం పక్షాన రామలింగేశ్వర తత్సంబంధిత ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. భృగుమహర్షి త్రిమూర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో నిత్యానందంలో మునిగి తేలుతూ ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగ రూపులో ఉంటూ, ఎవరిచేతా పూజింప బడకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరిస్తున్నాయి. తన శాప విముక్తికై పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతారంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్ఠించి, పూజించి శాపవిమోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు స్థానిక పురాణాలు స్పష్ట పరుస్తు న్నాయి. రామావతారంలో దశరథుని ఆజ్ఞానుసారం వనవాస దీక్షలో, దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి క్షేత్రానికి ఏతెంచిన శ్రీరాముడు అలనాటికే వెలసియున్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఈశాన్యాన సైకత (ఇసుక) లింగాన్ని ప్రతిష్ట చేసినట్లు, శ్రీరామునిచే స్థాపించ బడినందున శ్రీరామలింగేశ్వరుడని నామాంకితుడైనట్లు స్థల పురాణం స్పష్టం చేస్తున్నది. 6వ శతాబ్దంలో స్థాపించబడి, 8వ శతాబ్దాంతం వరకూ వర్ధిల్లిన చాళుక్య రాజుల ప్రాభవంలో పునర్మించబడిన రామేశ్వరాలయంలోని గణేశ విగ్ర హములు అలనాటి శిల్పకళకు అద్దం పడుతున్నాయి. క్రీ.శ.978 నుండి 1140 వరకు పాలించిన కల్యాణి చాళుక్యుల వంశానికి చెందిన విక్రమార్క బిరుదాంకి తుడగు ఆరవ విక్రముని (1076-1126) నాటి శిలాశాసనం ఈ ఆలయంలో ఉంది. ఇందులో ఈ చాళుక్య రాజు "పరమేశ్వర, రణరంగభైరవ, మార్వల భైరవ, సుగంధవారణ, విక్రమాదిత్య" బిరుదులతో ప్రశంసింప బడినాడు. శాలివాహన శకం 1168 పరాభవ నామ సంవత్సర కాలం నాటి కాకతీయ గణపతి దేవుని శిలా శాసనం రామేశ్వర ఆలయంలో పూర్వపు చాళుక్య స్థంభంపైనే చెక్కబడి ఉంది. గణపతి దేవుడు ఇచటి రామేశ్వర, చండికల అంగ రంగ వైభోగములకు గావించిన కొన్ని దానములు శాసనములలో పేర్కొన బడినవి. ఈ ఆలయంలోని మహిషాసుర మర్ధిని, దక్షిణామూర్తి, సప్తమాతృకల విగ్రహాలు కూడా చాళుక్యుల కాలం నాటివేనని, పురావస్తు శాఖలో శాసన వ్యాఖ్యాతగా పనిచేస్తూ పరమపదించిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, స్థానికులు కీర్తి శేషులు సంగనభట్ల నరహరిశర్మ పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1309లో ఢిల్లీ నేలిన అల్లా. ఉద్దీన్ ఖిల్జీ సేనిని మాలిక్ నాయబ్ కాపూర్, ఇందూరు (నిజా మాబాద్ మీదుగా ధర్మపురి మార్గంలో కాకతీయుల పైకి దండెత్తి వెళ్ళిన సమయంలో క్షేత్రంలోని రామేశ్వర, -నృసింహాలయాలు ధ్వంసం చేయ బడినాయి. క్రీ.శ.1332-1367 మధ్యకాలంలో తెలంగాణ లోని వెలమ వీరుల సాయంతో, ముస్లింల నుండి దాస్య విముక్తి కలిగించిన ముసునూరి కాపయా మాత్యుని పాలనా కాలంలో, పరమహంస పరివ్రాజకాచార్య నారాయణాశ్రమ స్వామి ఉభయ దేవాలయాలకు చేయూతనిచ్చి తిరిగి అర్చనాదులకై కట్టుదిట్టం చేశారు. అబుల్ హసన్ తానాషా (1674-1687) మంత్రియగు మాదోభానూజీ సూర్యప్రకాశరావు మజుందార్ (మాదన్న మంత్రి) ఉభయ ఆలయాల అర్చన సహకరించారు. నాటినుండి స్థానిక దాతలైన విప్రవరుల ఆర్యవైశ్యుల, భక్తుల సహకారంతో పూజ నైవేద్యాలు విధివిదాన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తూ, కొంతకాలం క్రితం దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోబడింది.



ఫలితంగా లక్ష్మీనర సింహ దేవస్థానంలో అంతర్భాగమైంది. మాజీ రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు జువ్వాడి రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే శికారి విశ్వనాథం, ప్రస్తుత రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో, వివిధ ట్రస్టుబోర్డు చైర్మన్ల నేతృత్వంలోని ధర్మకర్తల మండలుల కృషితో, దాతల చేయూతతో నిధులను ప్రోగు చేసుకుని ముఖ్యమంత్రి సర్వ శ్రేయోనిధి ద్వారా ప్రత్యేక నిధులు పొంది, దేవాలయ పునరుద్ధరణ, సాలహార నిర్మాణం, అమ్మవారు, నంది, కలశ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టలు పూర్తి చేసుకుని, శృంగేరి శంకరాచార్య బహూకృత ఆదిశంకర శారదామాత మూర్తులను ఆలయంలో ప్రతిష్ఠించడం జరిగింది. ఇందారపు రామయ్య నేతృత్వంలోని దేవస్థాన పునరుద్ధరణ కమిటీ ప్రత్యేక కృషితో లక్షలాది నిధులను దాతల ద్వారా సమ కూర్చుకుని పలు మార్పులు చేర్పులతో కనీ వినీ ఎరుగని కొత్త శోభను సంతరించుకుంది.

అక్టోబర్ 15 నుంచి నిర్వహించే దసరా నవరాత్రుల సందర్భంగా ఎసి, ఇఓ సంకటాల శ్రీనివాస్ నేతృత్వంలో, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ పర్యవేక్షణలో, అర్చకులు దేవళ్ళ విశ్వనాథశర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం వలసిన వసతులు, ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, అరైమి నాడు సామూహిక కుంకుమా ర్చనలకు విశేష ఏర్పాట్లు చేశారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# మైత్రి బంధం



లాలిత్య చెరువు గట్టుపై దీర్ఘంగా ఆలోచిస్తూ నిలుచుంది తన కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. కన్న తల్లిదండ్రులైన తనను అర్థం చేసుకోలేదు అన్న మిషతో ప్రాణాలు తీసుకోబోతుంది లాలిత్య. అంతలో స్కూటీ శబ్దం వినబడడంతో చెట్టు చాటుకు పోయింది. లాలిత్య స్నేహితురాలు లావణ్య చూడనే చూసింది. నిజానికి లాలిత్యకు జరిగిన అవమానం తెలిసిన లావణ్య ఏ అఘాయిత్యం తలపెడుతుందన్న భయంతోటే తనను కలవడానికి పరుగులు పెట్టుకు వచ్చింది. హే !లాలిత్యా ఆగు! అందరికీ ధైర్యం చెప్పే నువ్వే ఇలా బేలగా తయారయ్యావ్ ఏంది. ఆ సమయంలో లావణ్యను చూసిన లాలిత్యకు ఏడుపు ఆగలేదు. వెక్కుతూనే ఇన్నాళ్లు నన్ను పెంచిన తల్లిదండ్రులైన నేను తప్పు చేయలేదంటే నమ్మలేదు. ఎవడితోనో రెండు రోజులు కులికి వస్తున్నాను అంటున్నారు కారణం చెప్పనంత మాత్రాన అదే అనుకోవాలా...ఇంతేనా వీరి ప్రేమ..వద్దు లావణ్య ఇంకా వారి మొహం కూడా నేను చూడలేను..అంటోంది. స్నేహం ధర్మం తో నా పరువు కోసం ప్రాణాల్ని ఫణంగా పెట్టే స్నేహితురాలు ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా ప్రాణస్నేహితురాలిని నేనెలా పోగోట్టుకుంటాను చెప్పు. అందుకే విషయం మొత్తం మీ అమ్మానాన్న లతో చెప్పేవచ్చాను అంది. చెప్పేసావా ఎంతపని చేశావు లావణ్య నిన్ను ఇక పురుగు కన్నా హీనంగా చూస్తారు. అలా ఏం జరగదు నిజానికి ఇప్పుడు నీకు వివరించే సమయం లేదు మిత్రమా..కాని సంతోషం నీకోసం ఎదురుచూస్తోంది నా పెళ్ళి రూపంలో అంది తల దించుకుంటూ...నిజమా అంది విప్పారిన నేత్రాలతో...ఇంటికి వస్తూ విషయం మొత్తం వివరించింది లావణ్య. ఇంటికి రాగానే లాలిత్య తలిదండ్రులు చెమర్చిన కళ్ళతో ఆలింగనం చేసుకున్నారు. రమేష్ లావణ్యల దంపతులయ్యారు.. లావణ్య పై బడ్డ నీలాపనిందలు తొలిగిపోయాయి.

సి.హేమలత, పుంగనూరు

## ఉగ్రవాదులు, దేశ ప్రజలకు జీవనాధారంగా
# మారిన గాజా సొరంగాలు

- ప్రాణాలను కాపాడుకోవడానికి సొరంగాలను ఉపయోగిస్తున్న ప్రజలు
- ఇజ్రాయెల్ నుంచి మరో 235 మంది భారతీయులు రాక



న్యూఢిల్లీ,అక్టోబర్13 : గాజా సొరంగాలు ఉగ్రవాదులు మరియు పౌరులకు 'జీవనాధారం'గా మారాయి. గాజా సొరంగాల్లో నివసిస్తున్న ప్రజలు, హమాస్ ఉగ్రవాదులు ఇద్దరూ తమ ప్రాణాలను కాపాడుకోవడానికి సొరంగాలను ఉపయోగిస్తున్నారు. ఉగ్రవాదులు తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు వీలుగా వీటిని నిర్మించారు. కానీ ఇప్పుడు గాజాపై ఇజ్రాయెల్ మొత్తం దాడి చేస్తోంది. దీంతో ఈ సొరంగాలు హమాస్ ఉగ్రవాదులకు, పౌరులకు 'జీవనాధారం'గా మారుతున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడికి గాజా స్ట్రిప్ మొత్తం మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అది పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు లేదా ప్రధాన మార్కెట్‌లు, ఆసుపత్రులు కావచ్చు. ఎక్కడ చూసినా మృతదేహాల కుప్పలు. నిమిషానికి బాంబులు, క్షిపణులు పడిపోతున్నందున, ఈ దాడి నుండి బయటపడిన వారు అవసరమైన మార్గాల ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ మరో సందేహం ఏంటంటే..గాజా స్ట్రిప్‌లో నివసిస్తున్న ప్రజలు ఇజ్రాయెల్ దాడుల నుండి తమను తాము ఎలా రక్షించుకుంటున్నారు? ఇందులో గాజా స్ట్రిప్‌లో నివసిస్తున్న ప్రజలు, హమాస్ ఉగ్రవాదులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి సొరంగాలను ఉపయోగిస్తున్నారని సమాచారం. ఈ సొరంగాల గురించి ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఉగ్రవాదులకు సహాయం అందించడానికి, వారి కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుగా వీటిని నిర్మించారు. కానీ ఇప్పుడు గాజాపై ఇజ్రాయెల్ మొత్తం దాడి చేస్తోంది. దీంతో ప్రజల జీవితాలు ప్రమాదంలో పడ్డాయి. అందువల్ల, ఈ సొరంగాలు హమాస్ ఉగ్రవాదులకు, పౌరులకు 'జీవనాధారం'గా మారుతున్నట్లు కనిపిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా, గాజా రెండు రకాల టన్నెల్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసింది. ఆసక్తికరంగా, హమాస్, ఇస్లామిక్ జిహాద్ వంటి తీవ్రవాద గ్రూపులు ఆయుధాలను, వారి యోధులను తరలించడానికి ఇజ్రాయెల్‌పై సాధ్యమైన దాడులను చేయడానికి సొరంగాల మార్గాన్ని సృష్టించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే..గాజా కింద మరొక గాజా ఉంది. ఇది సొరంగాల ద్వారా నిర్మించబడింది. ఉగ్రవాదులకు భద్రత కల్పించడం, సామాన్యులకు లాజిస్టిక్స్ తో పాటు మౌలిక వసతులు కల్పించడం ఈ సొరంగాల ఉద్దేశం. గాజాలోని ఈ సొరంగాలను హమాస్ తన కార్యకలాపాల కోసం నిర్మించింది. ఈజిప్టు సరిహద్దులో మరొక సొరంగాల నెట్‌వర్క్ ఉందని కూడా సమాచారం. గాజాపై ఇజ్రాయెల్ నిరంతర ముట్టడి కష్టతరమైన సంవత్సరాల్లో, ఆ ప్రాంతానికి ఆహారం, దుస్తులు, బొమ్మలు, కార్లను కూడా తీసుకురావడానికి వాణిజ్య సొరంగాలు తవ్వబడ్డాయి. ఈ సొరంగాలు ఏళ్ల తరబడి ఉపయోగించకపోయినప్పటికీ %--% గాజా సరిహద్దులపై ఇజ్రాయెల్ పూర్తి దిగ్బంధనం విధిస్తే వాటిని మళ్లీ వినియోగంలోకి తీసుకురానున్నారు. ఈజిప్టు సరిహద్దులో వందలాది సొరంగాలు తవ్వబడ్డాయి. దీని ద్వారా చాలా విషయాలు మాత్రమే కాకుండా ప్రజలను కూడా అక్రమంగా రవాణా చేశారు.. అయితే, ఇప్పుడు, హమాస్ కారణంగా మొత్తం గాజా, దాని ప్రజలపై సంక్షోభ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ సొరంగాలు మాత్రమే వారికి మనుగడపై ఆశలు కలిగిస్తున్నాయి. ఇజ్రాయిల్ - హమాస్ యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తిరిగి తీసుకురావడానికి భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్' ప్రారంభించింది. ఈ ఆపరేషన్ లో భాగంగా ఇజ్రాయిల్‌లో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది. 212 మంది భారతీయ పౌరులతో కూడిన మొదటి బ్యాచ్ శుక్రవారం భారతదేశానికి చేరుకుంది. అలాగే రెండో విమానంలో 235 మంది భారతీయులు టెల్ అవీవ్ నుండి బయలుదేరి ఈరోజు ఉదయం 6 గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. ఇజ్రాయిల్ నుండి 235 మంది భారతీయ పౌరులను తిరిగి తీసుకుని వస్తున్న ఎయిర్ ఇండియా రెండవ విమానం శుక్రవారం సాయంత్రం 5.35 గంటలకు టెల్ అవీవ్ నుండి బయలుదేరింది. అదే సమయంలో ఈ విమానం ఈరోజు ఉదయం 6 గంటలకు ఢిల్లీకి చేరుకుంది. దాదాపు 18,000 మంది భారతీయులు ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం బుధవారం 'ఆపరేషన్ అజయ్' ప్రారంభించింది. భారత పౌరుల భద్రతకు కట్టుబడి ఉన్నామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. మొదటి బ్యాచ్ 212 మంది పౌరులు శుక్రవారం ఉదయం చార్టర్డ్ విమానం ద్వారా భారతదేశానికి చేరుకున్నారన్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ నుండి భారతీయ పౌరులు తిరిగి రావడానికి మొదటి విమానం గురువారం సాయంత్రం 212 మందితో బెన్ గురియన్ విమానాశ్రయం నుండి బయలుదేరి శుక్రవారం ఉదయం ఢిల్లీకి చేరుకుంది. ఇలా స్వదేశానికి తిరిగి వస్తున్న భారతీయులకు సంబంధించిన ఖర్చులను భారత ప్రభుత్వం భరిస్తుంది. ఇజ్రాయిల్‌లో ప్రస్తుతం 18,000 మంది భారతీయులు నివసిస్తున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి గురువారం తెలిపారు.

# ఎన్నికల కోడ్‌తో పోలీసుల ముమ్మర తనిఖీలు

హైదరాబాద్,అక్టోబర్14 : తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు అంటూ తేదీని ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్టయింది. దీంతో ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా డబ్బు మద్యం బంగారం లాంటి వాటితో ప్రలోభ పెట్టకుండా ఉండేందుకు ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్నారు. సరైన పత్రాలు చూపించకుండా 50000 కు మించిన నగదు, బంగారం, వెండి లాంటి వాటి రవాణాకు ఎక్కడికక్కడ చెక్ పెడుతున్నారు. అయితే ఈ ఎన్నికల కోడ్ సికింద్రాబాద్‌లో ఉన్న హోల్‌సేల్ గోల్డ్ మార్కెట్ అయినా పాట్ మార్కెట్ వ్యాపారులకు శాపంగా మారింది. సికింద్రాబాద్ జనరల్ బజార్, పాట్ మార్కెట్‌లో వేలాది మంది స్వర్ణకారులు పనిచేస్తున్నారు. జనరల్ బజార్, పాట్ మార్కెట్‌లో వందలాది దుకాణాలు ఉన్నాయి. ఎన్నికల కోడ్ పేరుతో గత నాలుగు రోజులుగా పోలీసులు ఒక్కొక్కరిని ఆపి ఇక్కడి వ్యాపారులను దొంగలంటూ తనిఖీలు చేస్తున్నారు. వ్యాపారులు అక్కడ పనిచేసే సిబ్బంది ఆభరణాల పాలిష్ లేదా ఇతర పనుల కోసం చిన్న మొత్తంలో బంగారాన్ని, వెండి ఆభరణాలు తీసుకువెళ్తారు. అలా బంగారం తీసుకెళుతున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకుని పట్టుబడిన బంగారాన్ని సైతం ఎన్నికల కోడ్ పేరుతో సీజ్ చేస్తున్నారు. షాపుల బయట నిలబడి, ఎవరైనా షాపు నుంచి బయటకు వస్తే జేబులతో సహా బ్యాగులు చెక్ చేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. సందర్భాన్ని బట్టి ఈ మార్కెట్లో చిన్న మొత్తంలోనే కాదు కిలోల కొద్ది బంగారం, వెండి కూడా ఒక దగ్గర నుంచి ఇంకొక దగ్గరికి తరలించాల్సి ఉంటుంది. అలా తరలిస్తున్న సమయంలోనే పోలీసులు 1 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. దీని ధర సుమారు 70 వేలు. పోలీసులు వ్యాపారుల నుంచి కొద్ది మొత్తంలో బంగారాన్ని తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనివల్ల తమ వ్యాపారానికి అంతరాయం ఏర్పడుతుందని, కస్టమర్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని, దీంతో రోజు కూలి మీద ఆధారపడి బతికే వర్కర్లు ఇబ్బంది పడుతున్నారని పోలీస్ స్టేషన్ ముందు విశ్వకర్మ స్వర్ణకారులు ధర్నా చేశారు. మరికొద్ది రోజుల్లో పండుగలు రానున్నాయి. ఎలక్షన్ కోడ్ సృష్టించిన సమస్య కారణంగా మార్కెట్‌లోకి కస్టమర్లు రావడం లేదని వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా మంది స్వర్ణకారులు, దుకాణాల యజమానులు భారీగా నష్టపోవాల్సి వస్తుంది. గత ఎన్నికల్లో ఎప్పుడూ ఇలా జరగలేదు. ప్రస్తుత పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే జనరల్ బజార్, కుండల మార్కెట్, ఆభరణాలు, బులియన్ వ్యాపారులు, విశ్వకర్మ అసోసియేషన్ తమ తమ షాపులను మూసివేసి పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలియజేశారు. స్థానిక ఏసీపీ శ్రీను స్థానిక గోల్డ్ వ్యాపారులతో సమావేశమయ్యారు. మార్కెట్ ఏరియా లోపల, బయట పోలీసు సిబ్బంది తనిఖీ చేయరని హామీ ఇచ్చారు. వ్యాపార నిమిత్తం చిన్న పరిమాణంలో బంగారం తీసుకెళుతున్న స్వర్ణకారులను ఇబ్బందికి గురి చేయమని సూచించారు. డీలర్‌లు తమ మెటీరియల్‌ను ఎన్నికల సంఘం నుంచి విడుదల చేయడానికి అవసరమైన పత్రాలు, బిల్లులు, వోచర్‌లతో పాటు తీసుకువెళ్లాలని అన్నారు. రూ. 50000 కంటే ఎక్కువ విలువైన నగదు, బంగారం, వెండి ఉన్న వ్యక్తిని పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లయితే సదరు వ్యక్తి అవసరమైన పత్రాలను తీసుకువెళ్లినప్పటికీ, ఎన్నికల కమిషన్‌కు అప్పగిస్తారని చెబుతున్నారు. ఎందుకంటే బిల్లును తనిఖీ చేసి, వ్యక్తిని వెళ్లనివ్వడానికి పోలీసులకు అధికారం లేదు. జనరల్ బజార్ పాట్ మార్కెట్ గోల్డ్ వ్యాపారులు ఏంచేయాలోఅర్థంకాక తలలు పట్టుకుంటున్నారు.

# రాజకీయ పార్టీలు గొర్ల పెంపకం దారుల సంక్షేమం తమ మేనిఫెస్టోలో పెట్టాలి

### యాదవ సంఘ నాయకులు మేకల వీరన్న యాదవ్

**హుస్నాబాద్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2వ విడత గొర్రెల పంపిణీలో 3,85,675 మంది లబ్ధిదారులకు గొర్లను పంపిణీ చేయాల్సి ఉండగా అందులో లక్షా అరవై వేలా మంది డి డి లు కట్టి తమ వాటా ధనం ను 800 ల కోట్లు ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది .ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 2400 ల కోట్లను గొర్రెల రూపంలో లబ్ది దారులకు చెల్లించాలి.కానీ నామమాత్రంగా 50 కోట్లు విడదల చేసి చేతులు దులుపుకొన్నారు ఇవి ఏ మూలకు సరిపోవు.వాటా ధనం ప్రభుత్వం దగ్గర ఉండి అనేక కార్యక్రమాలకు ఉ పయోగించుకుంటున్నారు.మేము మాత్రం వాటా ధనం చెల్లించి అప్పుల పాలు అయినాము. హుస్నాబాద్ నియోజక వర్గంలోని హుస్నాబాద్ పట్టణ మండల మరియు అక్కన్నపేట్ మండళాల నుంచి 850 మంది డి డి లు కట్టి 5 నెలలు ముగుస్తుంది వాటా ధనంగా 4 కోట్లు చెల్లించి వున్నారు.గోర్లు మాత్రం రాలేదు దీనిపై అనేక సార్లు స్థానిక శాసన సభ్యులు ఓడితేల సతీశ్ కుమార్ ని జిల్లా మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ని కలిసి విన్నవించడం జరిగింది.అక్టోబర్ నెల చివరి వారం లోపు గొర్రెల పంపిణీ జరుగుతుంది అని హామీ ఇవ్వడం జరిగింది. మీ హామీని నిలబెట్టుకోవాలి అని ముఖ్యమంత్రి గారిని గొల్ల కురుమలు కోరుచున్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని గొల్ల కురుమలు అందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేశారు.అదేవిధంగా 50 ఏళ్ళు నిండిన ప్రతీ గొర్రెల కాపరికి నెలకు 5000 ల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల నష్ట పరిహార చెల్లించాలని ప్రతీ గ్రామంలో ఉన్న సహకార సంఘానికి 5 ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ అంశాలను పలు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో



పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గౌరవ ఉద్యమ నాయకులు మేకల వీరన్న యాదవ్ కౌన్సిలర్లు మ్యాదరబోయిన వేణు యాదవ్ ,వల్లపు రాజు,జనగామ ఉప సర్పంచ్ కొమురెల్లి, సహకార సంఘాల అధ్యక్షులు కాశబోయిన సంపత్, చౌదరి అశోక్, ఉపాధ్యక్షులు గొర్ల అజయ్ కార్యదర్శి గొర్ల లింగయ్య, గౌరవెల్లి భూ నిర్వాసితుల కమిటీ నాయకులు రాగి శ్రీనివాస్ యాదవ్, జనగామ సంగ సభ్యులు వల్లపు సతీష్, వర్కుటం రాకేష్, మండల నాయకులు గొర్ల విజయ్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీలో చేరిన మైనార్టీ మహిళా న్యాయవాది కౌసర్ ఖాన్



**కోరుట్ల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ సమక్షంలో శనివారం కౌసర్ ఖాన్ న్యాయవాది పార్టీలో చేరడం జరిగింది. మహమ్మద్ ముజాహిద్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌసర్ ఖాన్ మాట్లాడుతూ మహానీయుల ఆశయాలే పార్టీ మేనిఫెస్టో గా అన్ని కులాల మహిళలకు న్యాయం చేసే ఏకైక పార్టీ అని బహుజన సమాజ్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది అని సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని తెలిపారు. ఎస్సీ,బీసీ,ఎస్టీ,మైనార్టీ మహిళల బలోపేతానికి మరియు పార్టీ అభివృద్ధి కి ఎల్లవేళ కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ పేద బడుగు బలహీన మహిళల వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని పేర్కొన్నారు . బీసీలకు 70, మైనారిటీలకు 14 ఎమ్మెల్యే సీట్లు ఇస్తానని చెప్పిన ఏకైక పార్టీ బిఎస్పి పార్టీ అన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి నిశాంత్ కార్తికే నాయకత్వాన్ని బలపరచాలని కోరుతూ రానున్న రోజుల్లో యువత మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా కన్వీనర్ న్యాయవాది రోజా రాణి కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షురాలు న్యాయవాది శ్రావణ్య దీప. కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్, కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లె అక్షయ్. రాజేష్ . నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసి మరోసారి అధికారంలోకి రావాలని ఎంపి అరవింద్ కుట్ర



**మెట్ పల్లి అక్టోబర్ 14 (ప్రజామంటలు):** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.... 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా తనని గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని అలాగే నిజాం చెక్కర ఫ్యాక్టరీని తెరిపిస్తానని హామీ ఇచ్చావా లేదా బహిరంగంగా ప్రజలకు చెప్పాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ని డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లో తీసుకొస్తానన్న పసుపు బోర్డు ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని ఐదు సంవత్సరాలకు కేవలం ప్రకటన తీసుకొచ్చారని కానీ రైతులకు కావాల్సింది పసుపుకు మద్దతు ధరతో కూడిన పసుపుబోర్డు అని అది కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ 12000 మద్దతు ధర తో పాటు పసుపుబోర్డు ఇస్తామని చెప్పారని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్మపురి అరవింద్ పార్లమెంట్ సభ్యుడు నిజామాబాద్ ఎంతో ఆర్భాటంగా వచ్చి పసుబోర్డు ప్రకటన చేశారని మరి అదే వేదికపై పసుపుకు మద్దతు ధర చెల్లిస్తామని ఎందుకు చెప్పలేదని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు అలాగే ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తనని ఎంపీగా గెలిపిస్తే తెరిపిస్తానని లేదంటే ప్రైవేట్ సెక్టార్ లో తానే ప్రారంభిస్తారని ప్రజలకు హామీ ఇచ్చారని కానీ నేడు ఏడు నియోజకవర్గాలను తన పార్లమెంటు పరిధిలో గెలిపిస్తే అప్పుడు ఫ్యాక్టరీ తెరిపిస్తానని అంటున్నాడని ఇది ఎంతవరకు సమంజసం అని కృష్ణారావు అన్నారు ఐదు సంవత్సరాల క్రితం పసుపు బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదని ఇప్పటికి కూడా రైతులకు పసుపు కు మద్దతు ధర చెల్లిస్తామని ఎందుకు ప్రకటించడం లేదో బహిరంగంగా ప్రజలకు చెప్పాలని మన ప్రాంతంలో పసుపు పంట ఫిబ్రవరిలో మార్కెట్కు వస్తుందని పసుపు బోర్డు అని ప్రకటన చేశారని కానీ ఇప్పటికి కూడా మద్దతు ధర చెల్లిస్తానని మీరు ఎందుకు ఆ ప్రకటన చేయడం లేదని నిలదీశారు. రైతులను మోసం చేసి మరోసారి అధికారంలోకి రావాలని అరవింద్ కుట్ర చేస్తున్నాడని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు, కొమిరెడ్డి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, రైతు నాయకులు షేర్ నర్సిరెడ్డి, మెట్ పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గంగోని క్రాంతి కుమార్, అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, రైతు నాయకులు బద్దం స్వామి రెడ్డి, ఎల్లాల బాపురెడ్డి గోరుమంతుల ప్రవీన్, బాపూజీ. హుస్మాన్. చిరంజీవి, శంకర్, రాములు, అక్కపల్లి, అల్లూరి సురేందేర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ముకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ స్థానిక తహసిల్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అత్యంత జనాభా ఉన్న మున్నూరు కాపు నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి మున్నూరు కాపుల సత్తా ఏంటో చూపిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, రవి, సమిండ్ల రాజేష్, కొలగాని సత్య నారాయణ, కూతురు శేఖర్, ఉప్పు కిషన్, నీలి లింగయ్య, నరేష్, గదే కార్తిక్, తోట ప్రభు, కొమ్మెర మధుకర్, రాజు, చిట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో పిల్లల కోసం తొలిమెట్టు



**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** స్థానిక ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో జాతీయ సేవా పథకం యూనిట్ వన్ టూ త్రీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా కమిషనర్ వాకాటి కరుణ ఆదేశానుసారం ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పిల్లల కోసం తొలిమెట్టు అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ మాట్లాడుతూ%ౌ%.. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు మెరుగుపడేటట్లు ఆటపాటలతో ప్రతి శనివారం నివాసాలకు దగ్గరగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులతో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, జాతీయ సేవా పథకం సమన్వయకర్తలు డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి. జమున, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. సత్య ప్రకాష్, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హర్ జ్యోతి కౌర్, అకాడమీ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏ. జ్యోతిలక్ష్మి, సునీత, మాధవి, జోష్ణ, సంతోష్, వెంకట సాయి, గొల్లపల్లి తిరుపతి, ఎన్ఎస్ఎస్ 150 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో మండల విద్యార్థుల ప్రతిభ



**సైదాపూర్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** జిల్లాస్థాయి (ఎస్.జి.ఎఫ్) వాలీబాల్ పోటీలు. కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో సైదాపూర్ మండల క్రీడాకారులు అత్యున్నతమైన ప్రతిభను చాటారు. శనివారం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో 16 మండలాలు పాల్గొన్నాయి. 14 సం. బాలబాలికలు రెండు జట్లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. వీరి విజయం పట్ల మండల ఫిజికల్ డైరెక్టర్ కె. వెంకట్ రెడ్డి, క్రీడా రంగ ఉ పాధ్యాయుడు ఈ. రవీందర్, కే. శ్రీనివాస్, రాజ్ కుమార్, విష్ణువర్ధన్, బి. చంద్రకళ, జి. ప్రేమ్ ప్రథమ స్థానంలో విజయాన్ని సాధించిన క్రీడాకారులను అభినందించారు.

# నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ క్షమాపణ చెప్పాలి

**కోరుట్ల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** కేంద్రం పసుపు బోర్డు ప్రకటించినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుచూ ఏర్పాటు చేసిన పసుపు రైతుల ఆత్మీయ సమావేశంలో నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పై మరియు దళిత బంద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ని రసనగా స్థానిక బస్ స్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి మరియు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చిత్ర పటానికి వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు దళిత సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పసుపు రైతుల సభలో ఎంపీ



అరవింద్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే దళిత బంద్ పథకంలో లబ్ది దారుల దగ్గర నుండి మూడు లక్షల రూపాయలు తీసుకొన్నాడని ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎమెల్యే డబ్బులు తీసుకొన్నట్లు నిరూపించాలని లేనిచో ఎంపీ పై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన చిట్టాపూర్ బీఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసిన

### చిట్టాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం




**మల్లాపూర్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో జువ్వాడి కృష్ణారావు ని సన్మాంచిన ముదిరాజ్ సంఘ సభ్యులు అనంతరం ముదిరాజ్ సభ్యులు మాట్లాడుతూ.... మాకు ఈ ప్రభుత్వం అసెంబ్లీ ఏన్నికల్లో ఒక్క టికెట్ కేటాయించకపోవడం సిగ్గు చేటు ఈ సారి మార్పు కోరుకొని బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తేవడానికి మావంతు కృషి చేస్తాం అని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సాయి,గ్రామ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, వార్డ్ మెంబర్ అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపెల్లి రాజారెడ్డి, రాజేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, బర్ల మల్లేష్, హన్మాండ్లు, గడ్డం లింగారెడ్డి, ఇట్టేది రాజారెడ్డి, సరకంటి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రణయ్ గౌడ్, ముదిరాజ్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రవళిక సూసైడ్ చేసుకోవడం దారుణం

### విద్యార్థులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న స్పందించని సిఎం

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**హైదరాబాద్,అక్టోబర్14:** చిక్కడపల్లిలో ప్రవళిక అనే యువతి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్పందించారు.ప్రవళిక సూసైడ్ చేసుకోవడం దారుణమన్నారు. ప్రవళిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరీక్షలు పోస్ట్ పోన్ అవుతున్నాయని.., మీరు నాకోసం ఎంతో కష్టపడ్డారని వాళ్ళ అమ్మ నాన్న తో ఫోన్ లో బాధపడిందని అన్నారు. ఆమె మృతికి నిరసనగా యువత మొత్తం వచ్చారని బండి సంజయ్ తెలిపారు. లక్ష్మణ్, భానుప్రకాష్ వాస్తవాలను తెలుసుకుందామని వెళ్తే.. వారిపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారన్నారు. విద్యార్థులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న ముఖ్యమంత్రి స్పందించడని బండి సంజయ్ అన్నారు. ఇంకా మరోసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాడని బండి సంజయ్ అన్నారు. కుటుంబంలో మనోధైర్యం నింపకుండా లవ్ ఫెయిల్యూర్ అని చెబుతున్నాడని కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తప్పుడు ప్రకటనల వల్ల ఆ కుటుంబం కుమిలిపోతోందని తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ ఆమె మరణం లవ్ ఫెయిల్ వల్ల చనిపోయిందని అబద్ధపు లేఖలు సృష్టించేందుకు కూడా కేసీఆర్ వెనుకాడరని పేర్కొన్నారు. నిరుద్యోగులకు అండగా తాముంటామని బండి సంజయ్ అన్నారు. కోచింగ్ సెంటర్లు మొత్తం బంద్ చేసి మీ గ్రామాలకు వెళ్ళండని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడండని.. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించి బీజేపీకి ఓటు వేసేలా చూడండని అన్నారు. నిరుద్యోగులకు తాను నియామక పత్రాలు అందజేస్తానని బండి సంజయ్ అన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వం కూల్చడం పెద్ద మ్యాటర్ కాదని తెలిపారు. 50 రోజులు కొట్లాడండి.. బీజేపీకి అండగా నిలవండని బండి సంజయ్ పేర్కొన్నారు. నవంబర్ 30 కేసీఆర్ కు డెడ్ లైన్ కావాలని బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేయాలని తెలిపారు. కల్వకుంట్ల రాజ్యాంగం కావాలా.. అంబేద్కర్ రాజ్యాంగం కావాలా అని అన్నారు. కాంగ్రెస్, బీఆరెస్ ఒక్కటేనని విమర్శించారు. 3ంౌ6.. బీఆరెస్ ఇంటికి పోవడం ఫిక్స్ అని కామెంట్ చేశారు. కారు షెడ్డుకు పోయింది.. సారు ఫామ్ హౌజ్ కు.. 16 ఎక్కడ పోయిందో వారికే తెలియాలని బండి సంజయ్ అన్నారు.

# గుట్ట రాజరాజేశ్వరి స్వామి వద్ద జరిగిన గాయత్రి హెూమం

**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** శనివారం భాద్రపద శుద్ధ అమావాస్య రోజున పురస్కరించుకొని విశ్వగాయతీ పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గాయత్రి జ్ఞాన మందిర్ గుట్ట రాజా రాజేశ్వరి స్వామి దగ్గర గాయత్రి హెూమం నిర్వహించడం జరిగినది గాయత్రి పరివార్ సభ్యులు అశోక్ గుప్తా దంపతులు, కనపర్తి నాగభూషణం



దంపతులు, బెజ్జంకి సంపూర్ణ చారి దంపతులు కొమరవెల్లి లక్ష్మీనారాయణ దంపతులు బూరుగుపల్లి ఆంజనేయులు, చింత శ్రీనివాస్, దేవరకొండ ప్రసాద్, గువ్వ దేవయ్య, వడ్లూరి లక్ష్మీనారాయణ, 30 మంది కార్యకర్తలతో యజ్ఞము మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినదని కొమరవెల్లి లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# హుస్నాబాద్ లో జరిగే మహాసభ

### ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన నాగూర్ల వెంకన్న

**ఎల్కతుర్తి అక్టోబర్ 14 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలములోని బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుల సమావేశంలో ఎల్కతుర్తి ఇన్చార్జి రాష్ట్ర రుణ విమోచన చైర్మన్ నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ.... ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి మొదటి మహాసభ కావున ఎల్కతుర్తి మండల కేంద్రం నుండి జనం భారీగా తరలిరావాలని ముఖ్యమంత్రి కి హుస్నాబాద్ అంటే ఎనలేని ప్రేమ అని హుస్నాబాద్ ప్రజల పైన చాలా గట్టి నమ్మకం ఉన్నందున హుస్నాబాద్ లో మొదటి మహాసభ జరుగుతున్నదని కావున జనం భారీగా తరలి వెళ్లి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్



మారేపల్లి సుధీర్ కుమార్, మండలాల ఇన్చార్జులు శోభన్ బాబు, డాక్టర్ ప్రతీక్, ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శేషగిరి, వైస్ ఎంపీపీ నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ లోకిని సూరయ్య, మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, జి. మహేందర్ మండల యూత్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జంగం రాజు, అల్లకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి కొనసాగుతున్న చేరికలు



**సనత్ నగర్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. బీజేపీ నుండి ఇటీవల పెద్ద సంఖ్యలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా శనివారం కూడా అమీర్ పేట డివిజన్ కు చెందిన పలువురు మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీజపీ పార్టీ నుండి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అమీర్ పేట డివిజన్ బీ జే పీ మాజీ అద్యక్షులు ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్ నాయకత్వంలో సుమారు 20 మంది బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సనత్ నగర్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామని అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వివిధ బాషలు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని కూడా తమ బిడ్డలుగానే కండ్లలో పెట్టుకొని చూసుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటూ అవసరమైన సహకారం అందిస్తూ వస్తుందని చెప్పారు. ఎన్నికల సమయంలో మాయమాటలతో చుట్టపు చూపుగా వచ్చే పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కోసం పని చేస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందన్నారు. వివిధ పార్టీల నుండి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరుతుండటమే అందుకు నిదర్శనం అని మంత్రి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో చైన్ సింగ్, దేవేందర్ సింగ్, సర్దార్ బేగ్ సింగ్, సామిక్ పాల్, అశోక్ మంచాల, అశ్విన్ రాజ్ పురోహిత్, దర్శన్ రాజ్ పురోహిత్, భాను శ్రీకాంత్, అశోక్ రాజ్ పురోహిత్, విజయ్ సింగ్ రాజ్ పురోహిత్, శంకర్ లాల్ కచ్వా, శ్రవణ్ రాజ్ పురోహిత్ పాల్గొన్నారు.

## త్యాగాల తెలంగాణలో నిరుద్యోగుల ఆత్మహత్యలా?

**ప్రవల్లిక కుటుంబానికి తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

**టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**




**కోరుట్ల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 తోపాటు డీఎస్సీ పరీక్షలను వరుసగా వాయిదా వేస్తుండడంతో తీవ్ర మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్ లోని బృందావన్ గర్ల్స్ హాస్టల్లో ప్రవల్లిక అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమనీ, తక్షణమే ప్రవల్లిక కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కోరుట్లలో శనివారం నాడు విలేకరులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తూ తరచుగా వాయిదా వేస్తుండడం వల్లే విద్యావంతులైన నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు నెలకొన్నాయనీ ఆరోపించారు. విద్యావంతులైన నిరుద్యోగ యువత సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలను వెచ్చిస్తూ శిక్షణ పొందుతూ పోటీ పరీక్షలకు ప్రిపేరవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా పేపర్ లీకేజీలు, పరీక్షలను తరచుగా రద్దు చేస్తూ విద్యార్థుల జీవితాలతో రాష్ట్రం లోని కేసీఆర్ సర్కార్ చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. విద్యార్థినీ ప్రవల్లిక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం వంటి సంఘటన రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలచివేస్తోందనీ, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లయినా లేకపోవడం దారుణమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉద్యమాలను చేసి విద్యార్థులు , యువజనులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో విద్యావంతులైన నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడడం చాల బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం టిఎస్ పిఎస్సీ వైఫల్యం వల్లే పరీక్షలు వాయిదా పడుతున్నాయనీ, ప్రవళిక ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. విద్యావంతులైన నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ కెసిఆర్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు . విద్యార్థులు, యువజనులు ఆత్మహత్యలకు , బలిదానాలకు పాల్పడవద్దనీ, ఉద్యోగాల భర్తీ కోసం కలసికట్టుగా ఐక్య ఉద్యమాలతో రాష్ట్ర సర్కారుపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగాలను సాధించుకుందామని టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండి ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తున్నాము

**కలెక్టర్ యాస్మిన్ భాష**



**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రకాల టీమ్ లు అప్రమత్తంగా ఉండి ఎన్నికల కమీషన్ ఆదేశాలను అమలు పరుస్తున్నామనీ జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల పరిధిలో ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు పరచడానికి టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మూడు నియోజక వర్గాల పరిధిలో ఎన్నికల కోడ్ కు ముందు 6603 పలు రకాల ప్రభుత్వ ప్రచారానికి సంబంధించి గోడలపై రాతలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ఇతరత్రా తొలగించమని, ఇందులో 2534 ప్రభుత్వ, 4069 ప్రైవేట్ ప్రాంతాలలోని తొలగించడం జరిగిందని తెలిపారు. అనధికార మద్యం రవాణాను అరికట్టడంలో భాగంగా అబ్కారీ శాఖ అధికారులు, సిబ్బంది 11 దాడులు నిర్వహించి 115.50 లీటర్ల అక్రమ లిక్కర్ సీజ్ చేయడం జరిగిందని, నాలుగు కేసులు నమోదు చేసి ఇద్దరినీ అరెస్ట్ చేశామని తెలిపారు. 4.135 లీటర్ల ఐఎమ్ ఎఫ్ఎల్ బాటిల్స్ సీజ్ చేసి ఒక కేసు నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళినీ అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమంగా మద్యం, నగదు తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంతో పాటు వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా డబ్బు, మద్యం, వంటివి తరలిస్తున్న వారి సమాచారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 1800 425 7620 లేదా 1950 లకు గాని లేదా ఫోటోలు, వీడియోలు సి విజిల్ యాప్ ద్వారా గాని తెలియజేయ వచ్చని, అలాంటి సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**రైతు నాయకులు డిమాండ్**



**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక మండల నాయకులు ఎలేటి జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు గ్రామాల్లో తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండడంతో రైతులు నీట్ట నిలువునా దోపిడీకి గురవుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో మొన్నటి వరకు బహిరంగ మార్కెట్లో క్వింటాల్ కు 2200 పలికిన ధర నేడు ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్ గా మారి రేటును 1700 రూపాయలకు తగ్గించి నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక రైతులు అల్లాడిపోతున్నారని ఏలేటి జలంధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను కలిపించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమం లో రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పై కెసిఆర్ కు సెంటిమెంట్ కానీ డెవలప్ మెంట్ లేదు

**కుర్చీ వేసుకుని కూర్చుని గౌరవెల్లి ప్రాజెక్టు కట్టిస్తానని మాట మరచిన కే.సి.ఆర్.**

**మాజీ యం.పి. పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హనుమకొండ రోడ్ లోని తన నివాసంలో ప్రెస్ మీట్ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ లో జరిగిన అభివృద్ధి పక్కన ఉన్నటువంటి గజ్వేల్ సిద్దిపేట సిరిసిల్ల నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి తో పోల్చితే హుస్నాబాద్ లో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునని రాష్ట్రంలోని శాసనసభ్యులు ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరుతుండగా హుస్నాబాద్ లో మాత్రం ముఖ్యమంత్రే స్థానిక శాసనసభ్యుని ఇంటికి వస్తారు అని హుస్నాబాద్ లో మెడికల్ కాలేజీ ఎందుకు ఏర్పాటు చేయలేదు, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ఏం చేశారని ఎన్నికలను అడ్డం పెట్టుకొని సెంటిమెంట్ రాజకీయాలు చేసే వారు అభివృద్ధి విషయంలో కూడా అదే శ్రద్ధ చూపాలి అలాగే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి గురించి స్థానిక శాసన సభ్యుడు ఎందుకు గళం విప్పడం లేదు అని ప్రశ్నించారు. ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చారు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి పత్తా లేదు హుస్నాబాద్ నియోజకవర్గ వివాదాల పరిష్కారం కోసం ఒక సబ్ కోర్టు మంజూరు కాకపోవడంపై ముఖ్యమంత్రి కేసీఆర్ జవాబు చెప్పాలి. కుర్చీ వేసుకుని కూర్చుని గౌరవెల్లి ప్రాజెక్టు కట్టిస్తానని మాట మరచిన ముఖ్యమంత్రి నాడు వైయస్సార్ హయాంలో ప్రాజెక్టు నిర్మాణం విషయంలో 70% పనులను పూర్తి చేసి హుస్నాబాద్ అభివృద్ధి విషయంలో గుండె స్పందనతో సమానంగా భావించాం. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన కాలువ తప్ప గడిచిన 10 సంవత్సరాలలో ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి పురోగతి కనబరచని వారు పంట పొలాలకు నీరు ఎలా ఇస్తారు ప్రాజెక్టు నిర్మాణంలో అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్స్ కేడం లింగమూర్తి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, వివిధ మండల అధ్యక్షులు, జంగపల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో మొదలైన 'పూలపండుగ సంబురాలు'

**తొమ్మిది రోజులపాటు వాడవాడల బతుకమ్మ ఆటలు**



**జగిత్యాల ఆక్టోబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పండుగ అయినా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. జగిత్యాల జిల్లాలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మతో అంగరంగ వైభవంగా ప్రారంభమాయ్యాయి. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనది. పల్లె, పట్నం, వాడ అని తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలను మహిళలు, యువతులు జరుపుకుంటారు. శనివారం పెత్ర అమావాస్యతో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి గ్రామం, పట్టణం,వీధిలోనీ ముఖ్య కూడళ్ళల్లో చిన్న పాటి భావి తవ్వి చుట్టూ ముగ్గులు వేసి అందులో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూ వలయాకరంగా తిరుగుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధమైన పాటలు పాడుతూ బతుకమ్మ సంబురాలను జగిత్యాలలో ప్రారంభించారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుంది. మనం దేవునికి పూలను పెట్టి పూజిస్తాం... కానీ పూలనే పూజించే విశిష్ఠమైన సంప్రదాయమే బతుకమ్మ పండుగకు తెలంగాణలో విశిష్టత ఉంది. ఈనెల 22 న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, యువతులు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, బంతి మొదలైన పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి కొత్త బట్టలు ధరించి జానపదాపాటల రూపంలో ఉన్న ఉయ్యాలా పాటలు పాడుతూ ఈ పండుగ జరుపుకోవడం ప్రత్యేకత. జగిత్యాల జిల్లాతో పాటు వివిధ వాడల్లో, జగిత్యాల పట్టణంలోని బట్టీవాడలో బతుకమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభామయ్యాయి. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట పెట్టి మహిళలు చుట్టూ తిరుగుతూ ఉయ్యాలా పాటలు పాడి సంబురంగా జరుపుకున్నారు.విద్యానగర్, హనుమాన్ వాడ, మార్కండేయ నగర్, పోచమ్మ వాడ, గాంధీనగర్, చిలుకవాడ, శివవీధి, చందయ్యాపల్లె, బతికేపల్లి, పోతారం, రాజారం, చిన్నాపూర్, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూరు, కొడిమ్యాల, ధర్మపురి, మేడిపల్లి, కథలాపూర్, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, మల్లాపూర్, సారంగాపూర్, పెగడపల్లి, బీరుపూర్ తదితర మండలాల్లో పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో చిట్ల లత, మాధురి, లక్ష్మి, మంజుల,రాజ్యలక్ష్మి, మంగ, మాధవి, శారద, శైలజ, రోజా, మనీషా, విజయ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

**ఎంపీ అరవింద్ చేసిన ఆరోపణలు అవాస్తవం**

**దమ్మూంటే నిరూపించాలి**

**ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**



**కోరుట్ల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం జరిగిన ఓ సమావేశంలో దళిత బంధు, బిసి బంధులో అవినీతికి పాల్పడినట్లు నిజామాబాద్ ఎంపి అరవింద్ తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ అభివృద్ధి చూసి ఓర్వలేకే ఎంపి అరవింద్ తనపై లేనిపోని నిందలు వేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసన్నారు. దమ్ముంటే ఆధారాలతో సహా నిరూపించాలని సవాల్ విసిరారు. తన నిజాయితీ గుర్తించి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తనను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన గుర్తు చేశారు. ఇకనైనా వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని అరవింద్ కు హితవు పలికారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటనకు మాత్రమే పరిమితమని, పది సంవత్సరాలు దాటిన పసుపు బోర్డ్ ప్రారంభం కాదన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా కోరుట్ల నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని ప్రశ్నించారు. గుజరాత్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ నాయకుల మాటలు ప్రజలు నమ్మవద్దని, పని చేసే వారినే గెలిపించాలని కోరారు. కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ దమ్ముంటే ఎంపి అరవింద్ పోటీకి సిద్ధం కావాలి గానీ వ్యక్తిగతంగా విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. పసుపు బోర్డు తెచ్చామని బీజేపీ నాయకులే సంబురాలు చేసుకుంటున్నారు తప్ప, ఆ వేడుకల్లో రైతులే రైతులే లేరని విమర్శించారు. రైతులకు ఆరాధ్య దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఆత్మహత్యల్లో తెలంగాణ రైతులు నెంబర్ వన్ అన్న కేంద్రమే తెలంగాణ ప్రభుత్వనికి కితాబు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, బిఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, ఎంబెరీ నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, ఫాహీం, ఎలిశెట్టి భూంరెడ్డి, గుగ్గిళ్ల సురేష్, వనతడుపుల అంజయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొదలైన బతుకమ్మ సంబరాలు





**ఎల్కతుర్తి అక్టోబర్ 14 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం జగన్నాధ పూర్ గ్రామంలో పెత్ర అమావాస్య రోజున బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ అలరించారు. తెలంగాణలో బతుకమ్మ సంబరాలను 9 రోజుల పాటు తొమ్మిది రకాల పూలతో జరుపుకుంటారని బతుకమ్మ పండుగ అంటే మహిళలందరూ సంతోషంగా ప్రకృతితో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగ అని తెలంగాణ ఆచారా లకుని ప్రతీకగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పెంద్యాల భాగ్యలక్ష్మి ఉప సర్పంచ్ మేడిదుల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిక్షపతి, స్వరూప, రాధ ఐలమ్మ, స్వరూప, కార్యకర్తలు కంది రవీందర్, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పంజాల తిరుపతి, యాకూబ్ పాషా, పెంద్యాల సుదర్శన్ ముచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



**సనత్ నగర్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** బతుకమ్మ వేడుకలు షురూ అయ్యాయి. శనివారం సిటీలో మహిళలు సంప్రదాయబద్దంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ పండుగను కన్నుల పండువగా నిర్వహించారు. రంగు, రంగుల పూలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. బౌద్ధనగర్, పద్మారావునగర్, బోయిగూడ, బన్సీలాల్ పేట ల్లో బతుకమ్మ మొదటి రోజు సందడి కనిపించింది. బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ వరలక్ష్మీ మంచాల మహిళా నేతలు పాల్గొన్నారు.

## మోత్కుపల్లి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న యువత

**హుస్నాబాద్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట్ మండలం మోత్కుపల్లి లో లో శనివారం మహిళలు బతుకమ్మలను పేర్చి ఆట పాటల నడుమ బతుకమ్మ పండుగ సంబరాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ సంస్కృతి, సంప్రదాయాలను పాటించారు. గ్రామంలోని పిల్లల నృత్యాలు చాలా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16న జమ్మికుంట కు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాక



**జమ్మికుంట అక్టోబర్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో డిగ్రీ కాలేజ్ మైదానంలో జరగబోయే రాజనాథ్ సింగ్ సభాస్థలిని ఈటెల భద్రయ్య తో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించి మాట్లాడు తూ.... అక్టోబర్ 16 సోమవారం దేశ రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ఉదయం 11 గంటలకి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ రాబోయేటువంటి శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతున్నారు రాష్ట్రంలో ఒక అవినీతి కుటుంబ పాలన కొనసాగుతున్నది అని అన్ని వర్గాల ప్రజలు కూడా ఈ యొక్క 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల నియంతృత్వమైన పాలనతో విరక్తి చెంది ఎప్పుడు ఎన్నికలు వస్తే బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుదామని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇటువంటి సమయంలో ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను రాష్ట్ర పాలనను చూసిన ప్రజలు ఒకసారి బిజెపి ప్రభుత్వంకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని గతంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పాలన ప్రజలంతా కూడా అవినీతి పాలన చూశారని ఒకసారి భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెట్టాలని అన్నారు సభకు భారీ సంఖ్యలో నాయకులు ప్రజలు హాజరై సభ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు. నియోజకవర్గ ఇన్చార్జి మాడ గౌతమ్ రెడ్డి ,ఇల్లందకుంట వీణవంక జమ్మికుంట మండల అధ్యక్షులు సోంపల్లి సంపత్ రావు, తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,తిరుపతి శ్రీనివాస్, పల్లపు రవి, మోడం రాజు, గండికోట సమ్మయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజులపాటు వాడవాడలా బతుకమ్మ ఆటలు

బతుకమ్మ సంబురాలు



**గొల్లపల్లి అక్టోబర్ 14 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మతో అంగరంగ వైభవంగా ప్రారంభమాయ్యాయి. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనది. వాడ అని తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలను మహిళలు, యువతులు జరుపుకుంటారు. శనివారం పెత్ర అమావాస్యతో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. వీధిలోనీ ముఖ్య కూడళ్ళల్లో చిన్న పాటి భావి తవ్వి చుట్టూ ముగ్గులు వేసి అందులో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూ వలయాకరంగా తిరుగుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధమైన పాటలు పాడుతూ బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుంది. మనం దేవునికి పూలను పెట్టి పూజిస్తాం. కానీ పూలనే పూజించే విశిష్ఠమైన సంప్రదాయమే బతుకమ్మ పండుగకు తెలంగాణలో విశిష్టత ఉంది. ఈనెల 22 న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, యువతులు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, బంతి మొదలైన పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి కొత్త బట్టలు ధరించి జానపదాపాటల రూపంలో ఉన్న ఉయ్యాలా పాటలు పాడుతూ ఈ పండుగ జరుపుకోవడం ప్రత్యేకత. బతుకమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభామయ్యాయి. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట పెట్టి మహిళలు చుట్టూ తిరుగుతూ ఉయ్యాలా పాటలు పాడి సంబురంగా గొల్లపల్లి, మండలాల్లో వివిధ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలతో సంబరాలు ప్రారంభ మయ్యాయి.

## ఎల్కతుర్తి మండలంలో ఆడపడుచుల బతుకమ్మ సంబరాలు

**ఎల్కతుర్తి అక్టోబర్ 14 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మలు ఆడిన మహిళల గ్రామం లోని మహిళలంతా శివాలయం వద్ద గుమ్మికూడి ఎంగిలిపూల బతుకమ్మ ఎంతో ఆనందంగా ఆడినారు. ఎంతో మంది మహిళలు, యువతులు పెళ్లిళ్ల చేసుకుని వెళ్లిపోగా ఎంగిలిపూల బతుకమ్మ రోజు అందరూ కలిసి ప్రతి ఒక్క మహిళ, యువతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలతో సహా తీరొక్కపువ్వు పేర్చుకొని వచ్చి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి బతుకమ్మ పండుగకు మనమందరం మహిళలు ఇలాగే కలుసుకోవాలని కోరుకున్నారు.







తరిగొప్పుల మండల కేంద్రములో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

## శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమం

**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** ఆదివారం శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవాలయం కొత్త బస్టాండ్ చౌరస్తా నుండి ఉదయం 10:30 ని లకు ప్రారంభంమై విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘము పురానిపేట వరకు సాగును. కావున భక్తులందరూ సమయానికి బ్రహంగారి ఆలయంకు విచ్చేసి అమ్మవారి ఎదుర్కొలు శోభయాత్రలో భక్తి శ్రద్ధలతో పాల్గొనగలరని కోరారు.

## భక్తుల కొంగు బంగారం

# "భక్త మార్కండేయ దేవాలయం"

### నేటి నుండి "శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు"

### దేవాలయంలో విద్యుత్ దీపాల వెలుగులు



**జగిత్యాల అక్టోబర్ 14 (ప్రజామంటలు):** పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 47వ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాతకు, శ్రీ దుర్గాదేవి ప్రతిమను నెలకొల్పనున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో ఆలయం కిటకిటలాడనుంది. అయితే ఆదివారం 15-10-2023 నుండి 23-10 -2023 తేదీ వరకు ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రహ్మణుల మంత్రోచనాలతో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు విద్యుత్ దీపాలతో చలవ పందిళ్లతో ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం 8.15 ని'లకు అమ్మవారి శోభాయాత్ర తో స్థానిక అంగడి బజార్ వాసం భీమయ్య సునీత ఇంటి నుండి వివిధ వేషధారణ లు, విద్యార్థుల నృత్యాలు, మంగళ వాయిద్యాలతో ప్రారంభమై తహసిల్ చౌరస్తా, టవర్ సర్కిల్, సర్దార్ సత్రం , కాంతి భవన్, యావర్ రోడ్ మీదుగా దేవాలయంకు శోభాయాత్ర చేరనుంది. అనంతరం మహా గణపతి పూజ, పుణ్యా హవాచనం, నవగ్రహ, యోగినీ, వాస్తు క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపన, అష్టాదశ శక్తిపీఠ కలశ స్థాపన, అఖండ దీప స్థాపన, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, మాలాధారణ, మహా పూజ, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం నుండి నిత్య పూజ, అంకురారోపణ, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, సోమవారం ఉ: 8 గంటల నుండి 10 వరకు నిత్య పూజ, మంగళహారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. సా: నిత్య పూజ, గాజుల అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. మంగళవారం ఉదయం హరిద్రా గణపతి పూజ నిత్య పూజ, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. బుధవారం ఉ: 8 గం"ల నుండి 10 గం" ల వరకు నిత్య పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. సా: నిత్య పూజ, శాకాంబరీ అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. గురువారం ఉ: 8 గం"ల నుండి 10 గం" ల వరకు నిత్యపూజ, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. సా: నిత్య పూజ, బోనాల పండుగ, దీపోత్సవం, అన్నప్రసాద వితరణ. శుక్రవారం ఉ: 8 గం"లకు విద్యార్థులచే సామూహిక సర్వసతి పూజ, నిత్య పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. సా. నిత్య పూజ, కుంకుమార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. శనివారం ఉ: నిత్య పూజ, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ. సా" నిత్య పూజ, వసంతోత్సవం, మంగళహారతి, మంత్రపుష్పం, ఆదివారం ఉదయమ్ నిత్య పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. మధ్యాహ్నం చండీ హవనం, సా: నిత్య పూజ, జీవన లక్ష్మి బతుకమ్మ, పూలంగి సేవ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. సోమవారం ఉదయం " విజయదశమి " అమ్మవారి నిత్య పూజ, మహా కలశ ఉద్వాసన, అవభృత స్నానం, ఆశీర్వచనం, శోభాయాత్రతో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమాన్ వేణుగోపాలచార్య కౌశిక సూచనలతో దేవాలయంలోని ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ,తో పాటు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

### సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

### మంచిర్యాలలో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు

**మంచిర్యాల,అక్టోబర్14 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పై చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ ఎన్నికల్లోనైనా వామపక్ష పార్టీలు ప్రజా ఎజెండాను అమలు చేస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు వామపక్షాల మద్దతు తీసుకొని.. మరోవైపు కేసీఆర్ హడావిడిగా అభ్యర్థులను ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో మహాకూటమి ఏర్పాటులో జాప్యం జరగడంతో తమ పార్టీకి నష్టం జరిగిందని చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీతో మంతనాలు జరుపుతున్నామని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఐదు అసెంబ్లీ సీట్లు అయిన బెల్లంపల్లి, హుస్నాబాద్, మునుగోడు, కొత్తగూడెం, వైరా అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని ప్రతిపాదించామన్నారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. నరేంద్ర మోడీ నల్లధనం వెలికితీత, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన నేటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఫలాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సమగ్ర సర్వే చేసిన కేసీఆర్ ప్రజా ఆస్తులను దోచుకుంటున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో చట్టాలను చుట్టాలుగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని చాడ వెంకట రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పోటీ పరీక్షలను వాయిదా వేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ కేసీఆర్ రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ధరణి పోర్టల్ దరిద్రపు పోర్టల్ గా ఉంది, ధరణి పోర్టల్ కి వైరస్ పట్టిందని దుయ్యబట్టారు.

# వచ్చే నెల 8న నామినేషన్ వేస్తా

### రాష్ట్ర మంత్రి తలసాని

### న:భూతో న:భవిష్యత్ రీతిలో ఊరేగింపు



**సనత్ నగర్ అక్టోబర్ 14 (ప్రజామంటలు):** నవంబర్ 8న సనత్ నగర్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమా టోగ్రఫీల శాఖల మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రక టించారు. శనివారం మంత్రి ఆదర్శ్ నగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.... సనత్ నగర్ నియోజకవర్గంలో వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో నామినేషన్ ఊరేగింపు న:భూతో న: భవిష్యత్ రీతిలో ఉంటుందన్నారు. నిత్యం జనాల మధ్య ఉంటూ, వారి మౌలిక వసతుల కల్పనకు ఎల్లవేళలా చేసిన కృషి తనను మరోసారి గెలిపిస్తుంద న్నారు. సిటీలో ఎక్కడా చూసిన తన విజయంపై కాకుండా మెజార్టీ ఎంత వస్తుందనే దానిపైనే చర్చ నడుస్తుందన్నారు. తాను వ్యక్తిగత విమర్శలకు, పార్టీలపై కక్షపూరిత ప్రసంగాలకు వ్యతిరేక మని, తాను ఇంతవరకు చేసిన అభివృద్ధి పైనే మాట్లాడు తానని, అనవసర విషయాల జోలికి పోవడం తనకు ఇష్టం లేదన్నారు. డబుల్ బెడ్రూమ్ లపై ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారని, మరి తాము 70 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేశామని, మరో 30 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. దీనిపై ఇప్పుడు ప్రతిపక్షాలకు ఏం మాట్లాడాలో తోచక, మౌనంగా ఉండిపోయారన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో ఎలాంటి పక్షపాతం, అవినీతి లేకుండా, పేదవారికి ఒక్కపైసా ఖర్చు లేకుండా ఇండ్లను అందచేశామని, అలాగే పార్టీల కతీతంగా కాంగ్రెస్, బీజేపీ, తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులకు కూడ ఇచ్చామన్నారు. డబుల్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరిగిందన్నారు. మరో లక్ష ఇండ్లను కట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఖర్చుకు, నిధులకు వెనకాడేది లేదని మంత్రి తలసాని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీ.ఆర్.ఎస్ సర్కారు మరోసారి విజయం సాధించి, హ్యాట్రిక్ కొడుతుందన్నారు. కాంగ్రెస్ కు రాజీనామా చేసిన సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్యపై పీసీసీ ప్రెసిడెంట్ నోటి కొచ్చినట్లుగా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాజకీయాల్లో కనీస హుందాతనం పాటించాలని, పొన్నాల వయస్సుకైనా గౌరవం ఇవ్వాల్సి ఉందన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పైన ప్రత్యేక దృష్టి పెట్టిన శివసేన పార్టీ అధిష్టానం

### తెలంగాణ ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థుల వివరాలు

### సెంట్రల్ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్ కి అందించిన

### శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ



**ముంబై అక్టోబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పైన ప్రత్యేక దృష్టి పెట్టిన శివసేన పార్టీ అధిష్టానం. శనివారం ముంబైలోని సెంట్రల్ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్ ని కలిసిన శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ. అసెంబ్లీ ఎన్నికల పైన ముంబై సెంట్రల్ కార్యాలయంలో పలువురు నేతలతో సమావేశం. పోటి చేసే అభ్యర్థుల వివరాలు సెంట్రల్ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్ కి అందించిన శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటీ గోపీ కిషన్. వివిద పార్టీల నుంచీ పార్టీలో చేరే వారి పైన చర్చించిన అధిష్టానం. త్వరలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే తెలంగాణ షెడ్యూల్ విడుదల చేస్తామన్న సెంట్రల్ శాఖ. త్వరలో హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగంగ సభ. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జహీరాబాద్, మహబూబబాద్ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ సంఖ్యలో త్వరలో పార్టీలో చేరికలు. తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను, మరాఠీలను వెళ్లి కలిసి పార్టీలోకి ఆహ్వానించాలనీ ఆదేశాలు జారీ. జిహెచ్ఎంసి పరిధిలో అన్ని శాసన సభ స్థానాలలో శివసేన పార్టీ పట్టు సాధిస్తుంది. త్వరలో 5 రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యుల తో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే భేటీ. ఇప్పటికైతే ఎలాంటి పొత్తులు లేవని తేల్చి చెప్పిన శివాజీ. శివసేన బిజెపి పొత్తు కేవలం మహారాష్ట్ర వరకే అంటున్న శివాజీ. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఒంటరిగా ముందుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేసిన శివాజీ. బిజెపి పార్టీతో పొత్తులు లేకుండా ఒంటరిగా ముందుకు వెల్దామని సెంట్రల్ శాఖకు విజప్తీ చేసిన శివాజీ. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటీ గోపీ కిషన్, శివసేన నేతలు గౌతం గౌడ్, సాయి సెపూరీ, రవి చైహాన్ మరియు తదితరులు ఉన్నారు.

## రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తాం

### వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవు

### ఎరువుల సమస్యను తీర్చింది మోడీనే

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్14 :** మోడీ సర్కార్ రాకముందు దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత ఉండేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని తెలిపారు. రామగుండం ఎంటీపీసికి మోడీనే శంఖుస్థాపన చేశారు, ప్రారంభం చేశారని కేంద్రమంత్రి అన్నారు. ఎరువుల సమస్యను తీర్చింది మోడీనేనని.. కొరత, కోతలు లేని నూతన భారతావనిని మోడీ ఆవిష్కరించారని పేర్కొన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు ఎరువుల మీద 2 లక్షల సబ్సిడీ కేంద్రం ఇస్తుందని తెలిపారు. ఎరువుల పరిశ్రమ, ప్రాజెక్ట్ ప్రారంభానికి మోడీ వస్తే కేసీఆర్ ఫాంహౌస్, ప్రగతి భవన్ లో పడుకున్నాడని విమర్శించారు.కొడుకు సీఎం, అయన జాతీయ నేత కావాలని శ్రద్ధ తప్ప కేసీఆర్ కి తెలంగాణ ప్రజల పై లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఓట్ల పైన ధ్యాస తప్ప తెలంగాణ అభివృద్ధి పై ఆయనకు చితశుద్ధి లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫిజిబిలిటీ కాదు దాన్ని మెంటైన్ చేయలేమని అంటున్నారని తెలిపారు. ఇంజనీర్లను పక్కన పెట్టి ఫాంహౌస్ ఇంజనీర్ గా మారి తెలంగాణ ప్రాజెక్ట్ లను కేసీఆర్ ముంచుతున్నాడని దుయ్యబట్టారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆలస్యానికి కారణం కేసీఆరేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలి అంటే నదుల అనుసంధానం జరగాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలుగా మారాయని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాల్సి ఉందని కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన చేస్తున్నారని మండి పడ్డారు. కేసీఆర్ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని.. రాజకీయ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అప్పు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని కిషన్ రెడ్డి తెలిపారు. 7 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని.. కేంద్రం చిత్తశుద్ధితో సహకారం చేస్తుంటే వీళ్ళు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే.. బీజేపీ అధికారంలోకి వస్తే రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనవరి ఒకటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తాయని తెలిపారు. రైతు రాజ్యాన్ని తెలంగాణలో తీసుకొస్తాం కేసీఆర్ లాగా ఎకరానికి కోటి రూపాయలు వస్తున్నాయని మభ్య పెట్టమన్నారు.

## పేపర్ల లీకేజీకి బాధ్యత వహించాలి

### కేటీఆర్ పై రేణుకా చౌదరి ఫైర్

**హైదరాబాద్,అక్టోబర్14:** విద్యార్థుల ప్రాణాలకి విలువ లేదా? కేటీఆర్ ఐటీ కింగ్ అంటారు.. పేపర్ల లీకేజీకి ఆయనే బాధ్యత వహించాలని కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖాబార్ధార్ జాగ్రత్తగా ఉండు కేసీఆర్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ తన పార్టీ పేరు మార్చి తన జాతకం, గోత్రం మార్చుకున్నాడని కీలక వ్యాఖ్యలు చేశారు. నిస్సహాయతతో ప్రవళిక ఆత్మహత్య చేసుకుందన్నారు.

prajamantalau daily pages (15-10)_times of varha main (13-2).qxd 10/15/2023 5:24 AM Page 7



# రోహిత్ విశ్వరూపం..









### హిట్‌మ్యాన్, శ్రేయాస్ సూపర్బ్ ఇన్నింగ్స్
### పాకిస్తాన్‌పై టీమిండియా సూపర్ విక్టరీ,
### 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్ పై గెలుపు

వన్డే ప్రపంచకప్ లలో పాకిస్తాన్ పై టీమిండియా దే మరోసారి పైచేయి అయ్యింది. ఇప్పటి వరకు వన్డే ప్రపంచకప్ వేదికలపై భారత్, పాకిస్తాన్ జట్లు 8 సార్లు తలపడగా.. ఎనిమిది సార్లు కూడా టీమిండియానే విజేతగా నిలిచింది. 192 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన భారత్ 30.3 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి గెలుపొందింది. ఈ వన్డే ప్రపంచకప్ లో భారత్ కు ఇది హ్యాట్రిక్ విజయం కావడం విశేషం. కెప్టెన్ రోహిత్ శర్మ (63 బంతుల్లో 86బీ 6 ఫోర్లు, 6 సిక్సర్లు) పాకిస్తాన్ పై విశ్వరూపం ప్రదర్శించాడు. శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 53 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన భారత్ కు రోహిత్ శర్మ మరోసారి శుభారంభాన్ని అందించాడు. అఫ్గానిస్తాన్ పై శతకంతో చెలరేగిన రోహిత్.. అదే ఫామ్ ను ఇక్కడ కూడా కొనసాగించాడు. డెంగ్యూ నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన శుబ్ మన్ గిల్ (16) నిరాశ పరిచాడు. అయితే 4 ఫోర్లతో ఉన్నంతసేపు పాకిస్తాన్ బౌలర్లను హడలెత్తించాడు. గిల్ అవుటైన తర్వాత కోహ్లీ (16) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. అయితే మరో ఎండ్ లో ఉన్న రోహిత్ మాత్రం పాకిస్తాన్ బౌలర్లపై విరుచుకుపడి ఆడాడు. సిక్సర్లు.. ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. ఇక మరో ఎండ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ధాటిగా ఆడాడు.దాంతో భారత్ లక్ష్యం వైపు వేగంగా సాగింది. సెంచరీ చేసేలా కనిపించిన రోహిత్ శర్మ 86 పరుగుల వద్ద అవుటయ్యాడు. అనంతరం కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ లు మ్యాచ్ ను ముగించేశారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (58 బంతుల్లో 50బీ 7 ఫోర్లు) అర్ధ సెంచరీ చేశాడు. మొహమ్మద్ రిజ్వాన్ (69 బంతుల్లో 49బీ 7 ఫోర్లు), ఇమాముల్ హక్ (38 బంతుల్లో 36బీ 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఇక భారత బౌలర్లలో బుమ్రా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, సిరాజ్ లు తలా రెండు వికెట్లు తీశారు. ఇక ఈ మ్యాచ్ లో ఒక దశలో పాకిస్తాన్ 300 పరుగులు సులభంగా చేసేలా కనిపించింది. బాబర్ ఆజమ్, మొహమ్మద్ రిజ్వాన్ లు ఆడుతున్నంత సేపు పాకిస్తాన్ బ్యాటింగ్ సాఫీగా సాగిపోయింది. అయితే ఒకే ఒక్క ఓవర్ మ్యాచ్ నే తిప్పేసింది.కుల్దీప్ యాదవ్ వేసిన 33వ ఓవర్ మ్యాచ్ నే మలుపు తిప్పింది. 33వ ఓవర్ ఆరంభానికి ముందు పాకిస్తాన్ 3 వికెట్లకు 162 పరుగులు చేసి ఉంది. అయితే 33వ ఓవర్ వేసిన కుల్దీప్ యాదవ్ డబుల్ బ్రేక్ ను అందించాడు. ఆ ఓవర్ లో ఇన్ ఫామ్ బ్యాటర్ సౌద్ షకీల్ ను ఎల్బీగా వెనక్కి పంపాడు. మొదట అంపైర్ నాటౌట్ గా ఇచ్చినా.. రివ్యూకు వెళ్లిన భారత్ సక్సెస్ అయ్యింది. అనంతరం ఇఫ్తికర్ అహ్మద్ వచ్చీరావడంతోనే ఫోర్ బాదాడు. అయితే అదే ఓవర్ ఆఖరి బంతికి ఇఫ్తికర్ అహ్మద్ ను కుల్దీప్ బౌల్డ్ చేశాడు. దాంతో పాకిస్తాన్ 4 పరుగుల వ్యవధిలో రెండు కీలక వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్ ఆఖరి బంతికి రిజ్వాన్ ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే అప్పటి వరకు వెనుకంజలో ఉన్న టీమిండియా ఒక్కసారిగా గేమ్ లోకి దూసుకొచ్చింది. సాఫీగా సాగుతున్న పాకిస్తాన్ ఇన్నింగ్స్ లో అల్లకల్లోలం జరిగిపోయింది.ఇక చివర్లో పాకిస్తాన్ బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరితర్వాత ఒకరు క్యూ కట్టారు. 33వ ఓవర్ వేసిన కుల్దీప్ యాదవ్ భారత్ కు బ్రేక్ ఇవ్వడంతో పాటు టీమిండియా విజయానికి బాటలు కూడా వేశాడు.

# నయన్ ఫోటో షూట్

## మ్యాగజైన్ కోసం గ్లామర్ ఆరబోత



దక్షిణాదిలోని కథానాయికల్లో అగ్రహీరోయిన్‌గా రాణిస్తున్న నయనతార తాజాగా ఓ మ్యాగ్‌జైన్ కోసం గ్లామర్ ఫొటో షూట్ నిర్వహించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నయనతార తమిళంలో నటించిన 'ఇరైవన్', బాలీవుడ్‌లో 'జవాన్' చిత్రాలు మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా 'జవాన్' కలెక్షన్లు బాలీవుడ్‌లో పాత రికార్డులను తిరగరాశాయి. ప్రస్తుతం ఆమె 'టెస్ట్' అనే మూవీతో తన 75వ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలావుండగా నయనతార తన సినీ కెరీర్ ఆరంభంలో 'బిల్లా' వంటి చిత్రాల్లో ఫుల్ ఎక్స్‌పోజింగ్ చేస్తూ నటించారు. ఆ తర్వాత ఆమె ఎక్స్‌పోజింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు ప్రాధాన్యం ఇస్తూ.. తన ఇమేజ్‌ను పెంచుకుంటూ వచ్చారు. ఎవరైనా హీరో సరసన నటించినప్పటికీ.. హుందా అయిన పాత్రలనే ఆమె చేస్తోంది. కానీ ఇప్పుడు ఆమె మనసు మార్చుకుందనేలా కోలీవుడ్ ప్రేక్షకులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు బాలీవుడ్‌లో స్థిరపడాలనే ఆశ ఉందనే విధంగా కోలీవుడ్ మీడియా సైతం వార్తలు రాస్తుండటం విశేషం. 'జవాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌తో బాలీవుడ్‌లో స్థిరపడేందుకు నయనతార ప్రయత్నాలు మొదలెట్టిందని.. అందుకే మళ్లీ ఎక్స్‌పోజింగ్ వైపు మొగ్గు చూపుతుందనే కామెంట్స్ నయనతారపై వినిపిస్తున్నాయి. ఆమెపై ఇలాంటి వార్తలు రావడానికి కారణం.. తాజాగా బాలీవుడ్‌కి చెందిన ఓ మ్యాగ్‌జైన్ కవర్ పేజీ కోసం నిర్వహించిన ఫొటోషూటే. ఈ ఫొటోషూట్‌లో ఆమె గ్లామర్‌ని ఒలకబోసింది. బాలీవుడ్ ప్రేక్షకులను ఆకర్షించాలనే ఇలా నయనతార ఎక్స్‌పోజింగ్‌కు దిగిందనేలా.. ఈ ఫొటోలను షేర్ చేస్తూ నెటిజన్లు కూడా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నయనతారకు చెందిన ఈ ఫొటోలు టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. మరి నిజంగా ఆమె బాలీవుడ్‌లో స్థిరపడేందుకే ఇలా చేసి ఉంటుందా? అనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది.





## టైగర్ ట్రైలర్‌కు భారీ స్పందన

టాలీవుడ్ మాస్ మహారాజ రవితేజ తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావు. 1970లో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా చలామణిలో ఉన్న టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ ఆధారంగా ఈ మూవీ తెరకెక్కుతోంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ నుంచి బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ టైగర్ నాగేశ్వర రావు స్పెషల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంఛ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా బధిరుల కోసం ఈ మూవీని ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో 65 స్క్రీన్స్‌లో విడుదల చేస్తునట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఇలాంటి ఫీట్ చేసిన తొలి తెలుగు సినిమాగా అత్యంత అరుదైన రికార్డును టైగర్ నాగేశ్వర రావు ఖాతాలో వేసుకుంది. ఇక టైగర్ నాగేశ్వర రావు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడా అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్లు మేకర్స్ తెలిపారు.

# కెసిఆర్ పేరుతో సినిమా



కేసీఆర్' పేరుతో ఇప్పుడొక సినిమా రాబోతోంది. గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై 'జబర్‌దస్త్' షో తో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రాకింగ్ రాకేష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'గరుడవేగ' వంటి ఎన్నో చిత్రాలకు డీవోపీగా పని చేసిన అంజి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టైటిల్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతం బంజారా తాండ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి 'కేసీఆర్' అంటే..కేశవ్ చంద్ర రమావత్ అనే పవర్ ఫుల్ టైటిల్ లాక్ చేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేతులు మీదగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో 50,000 మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణతో పాటు చిత్ర బృందం హాజరయ్యారు.




## బాలయ్య ఫ్యాన్స్‌కు ఇక పూనకమేనంటూ హల్‌చల్

మరో ఐదు రోజుల్లో ఈ పాటికి నేలకొండ భగవంత్ కేసరి అరాచకం గురించి మాట్లాడుకుంటాం. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొల్పాయి. ముందు నుంచి అనీల్ రావిపూడి దర్శకుడు కాబట్టి విజిల్స్ వేయించే డైలాగ్స్, గూస్‌బంప్స్ తెప్పించే సీన్లు గట్రా ఉండవేమో అని అందరిలో చిన్న డౌట్ ఉండేది. కానీ టీజర్, ట్రైలర్‌లు రిలీజయ్యాక.. అసలు సిసలైన బాలయ్య మాస్‌ను ఈ సినిమాలో చూడబోతున్నాం అని ఓ క్లారిటీ వచ్చేసింది. బీ, సీ సెంటర్‌ల ఆడియెన్స్ ఏవేవి కోరుకుంటో అవి ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు స్పష్టం అయింది. మరీ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను సైతం రప్పించే కంటెంట్ ఈ సినిమాలో ఉందని అనీల్ హింట్ ఇచ్చేశాడు. తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. అంతేకాకుండా సినిమా చూసిన తర్వాత సెన్సార్ వాళ్లు సినిమా బాగుందని టీమ్‌ను అప్రిషియేట్ చేసిందట. ఈ సినిమాలో ఇంటర్వెల్ సీన్ అరాచకమట. మరీ ముఖ్యంగా బాలయ్య స్క్రీన్ ప్రజెన్స్‌కు థమన్ పూనకాలు తెచ్చే రేంజ్‌లో మ్యూజిక్ ఇచ్చాడట ఇంటర్వెల్ సీన్‌కు సీట్‌లలో ఒక్కరు కూడా కూర్చోరని.. థియేటర్‌లు దద్దరిల్లిపోతాయని సెన్సార్ టాక్. ఇక ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తామట. ఇక ఈ సెన్సార్ రిపోర్ట్‌తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగాయి. ఇక ఈ సినిమా బిజినెస్ ఓ రేంజ్‌లో జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు సుమారుగా రూ.60 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుగుతుందని తెలుస్తుంది. ఇక రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలుపుకుంటే మరో రూ. 20 కోట్లు ఈజీగా బిజినెస్ జరుగుతుందట. మొత్తంగా చూసుకుంటే బాలయ్య కెరీర్‌లోనే అత్యధికంగా రూ.80 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటుందట. ఇది బాలయ్య కెరీర్‌లో ఆల్‌టైమ్ రికార్డు. పోటీగా లియో, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలున్నా ఈ రేంజ్‌లో బాలయ్య సినిమాకు బిజినెస్ జరుగుతుందంటే మాములు విషయం కాదు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. శ్రీలీల కీలక పాత్ర చేస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ÷న్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు.

# భగవంత్ కేసరికి సెన్సార్ పూర్తి

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com